# శుభోదయం!

ప్రతీ అక్షరం..ప్రజా సమరం......!

WWW.SUBHODAYAMDAILY.COM

ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 2 | సంచిక : 244 | ఎడిటర్ : వి. శ్రీనివాసరావు | పేజీలు :8 | బుధవారం 26 నవంబర్ 2025


### మన సంస్కృతి, నాగరికత..
## దేశానికి పునాది వంటివి



- డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్
- వలస పాలకులు, తూర్పు భారతదేశ వ్యాపారులు కలిసి మన భౌతిక సంపదను దోచుకోవడమే కాకుండా న్యూనత, తక్కువ ఆత్మగౌరవం వంటి విత్తనాలను కూడా నాటారు
- మేధో, సాంస్కృతిక విధ్వంసాన్ని థామస్ బాబింగ్టన్ మెకాలే వంటి వ్యక్తులు చాకచక్యంగా ప్రణాళిక చేసి అమలు చేశారు
- ఈ వలస మనస్తత్వానికి సంబంధించిన హ్యాంగోవర్ ఇప్పటికీ కొనసాగుతోంది

**అమరావతి**

మన సంస్కృతి, నాగరికత భారతదేశానికి పునాదిగా ఉన్నాయని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అన్నారు. ఎక్స్ వేదికగా ఆయన స్పందించారు. సనాతన ధర్మం యొక్క లోతైన జ్ఞానం మనకు సహనం, శాంతి, సామరస్యంతో పాటు.. సృష్టి పట్ల లోతైన గౌరవాన్ని నేర్పిందని తెలిపారు. వలస పాలకులు, తూర్పు భారతదేశ వ్యాపారులు కలిసి మన భౌతిక సంపదను దోచుకోవడమే కాకుండా న్యూనత, తక్కువ ఆత్మగౌరవం వంటి విత్తనాలను కూడా నాటారని అన్నారు. మేధో, సాంస్కృతిక విధ్వంసాన్ని థామస్ బాబింగ్టన్ మెకాలే - మిగతా3లో




## ఈ నెల 30న అఖిలపక్ష భేటీ

- ఈ కాలంలో 15 సిట్టింగ్‌లు నిర్వహించేందుకు షెడ్యూల్ ఖరారు
- శీతాకాల సమావేశాల కోసం అన్ని ఏర్పాట్లను పూర్తి
- ప్రభుత్వం ప్రవేశపెట్టబోయే బిల్లులపై, చర్చకు వచ్చే ముఖ్య అంశాలపై, విపక్షాల సహకారం అవసరంపై చర్చించనుంది
- త్వరలో జరగనున్న పార్లమెంట్ సమావేశాలు వాడీవేడీగా సాగే అవకాశం

# రాష్ట్రంలో ఇక 29 జిల్లాలు

- మంత్రుల కమిటీ సిఫార్సుకు సీఎం చంద్రబాబు ఆమోదం...
- ఏపీలో మరో మూడు కొత్త జిల్లాల ఏర్పాటుకు ఆమోదం
- పోలవరం, మార్కాపురం, మదనపల్లె కేంద్రాలుగా నూతన జిల్లాలు
- రాష్ట్రంలో 29కి పెరగనున్న మొత్తం జిల్లాల సంఖ్య
- కొత్తగా 5 రెవెన్యూ డివిజన్లు, ఒక మండలం ఏర్పాటుకు నిర్ణయం
- మంత్రుల కమిటీ సిఫార్సులకు ఆమోదం తెలిపిన సీఎం చంద్రబాబు



**అమరావతి**

ఆంధ్రప్రదేశ్‌లో పరిపాలనా సౌలభ్యం కోసం మరిన్ని కొత్త జిల్లాలను ఏర్పాటు చేసే ప్రక్రియకు ప్రభుత్వం పచ్చజెండా ఊపింది. రాష్ట్రంలో కొత్తగా మూడు జిల్లాలు, ఐదు రెవెన్యూ డివిజన్ల ఏర్పాటుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మంగళవారం తన ఆమోదం తెలిపారు. జిల్లాల పునర్వి భజనపై ఏర్పాటైన మంత్రుల కమిటీ సమర్పించిన సిఫార్సులపై సచివాలయంలో సమీక్ష నిర్వహించిన ఆయన, ఈ కీలక నిర్ణయం తీసుకున్నారు. దీంతో రాష్ట్రంలో మొత్తం జిల్లాల సంఖ్య 26 నుంచి 29కి పెరగనుంది. మార్కాపురం, మదనపల్లెతో పాటు గిరిజన ప్రాంతమైన రంపచోడవరం కేంద్రంగా పోలవరం జిల్లాను ఏర్పాటు చేయనున్నారు. ఈ ప్రతిపాదనలను త్వరలో కేబినెట్ సమావేశంలో చర్చించి, ఆమోదం పొందాక అధికారికంగా - మిగతా3లో

# నేనున్నాను..
## పులివెందుల ప్రజాదర్బార్‌లో వైఎస్ జగన్



- వరుస తుపాన్లు, వర్షాలతో తాము అల్లాడిపోతున్నా చంద్రబాబు ప్రభుత్వం నుంచి కనీస సాయం కూడా అందడం లేదు
- మేం సీట్లు కోల్పోయాం: వైద్య విద్యార్థులు
- కార్యకర్తలు, ప్రజలు, నేతలు, అభిమానులతో మమేకం
- పులివెందుల చుట్టుపక్కల వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన వారిని ఆప్యాయంగా పలకరించిన వైఎస్ జగన్..

**వైఎస్సార్**

వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి రాకతో పులివెందుల జనసందోహంగా మారింది. భాకరాపురంలోని తన క్యాంపు కార్యాలయంలో మంగళ వారం సాయంత్రం ఆయన ప్రజా దర్బార్ నిర్వహించారు. కార్యకర్తలు, ప్రజలు, నేతలు, అభిమానులతో మమేకమయ్యారు. వారి బాధలు, కష్టాలు, సమస్యలు వింటూ.. - మిగతా3లో

## నన్ను చాలెంజ్ చేస్తే.. బీజేపీ పునాదులే కదిలిస్తా

- బీజేపీ సర్ ప్రక్రియను ఉపయోగించి ఓటర్లను తొలగిస్తోందని
- బీజేపీ రాజకీయంగా తనను ఓడించలేదని గతంలోనే పదిసార్లు చెప్పా
- ‘అక్రమ బంగ్లాదేశీయులను” తొలగించడమే లక్ష్యమైతే, బిజెపి పాలిత రాష్ట్రాల్లో ఎస్ఐఆర్ ఎందుకు నిర్వహిస్తున్నారు
- పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ





## మేం సంపద కోసం అధికారంలోకి రాలేదు

- ఇన్ని నిధులు ఎక్కడి నుంచి వస్తున్నాయని ప్రజలు అడుగుతున్నారు
- ప్రభుత్వ నిధులను పూర్తిగా ప్రజల కోసమే వినియోగిస్తున్నాం
- ఒక్క రూపాయి కూడా దుర్వినియోగం కానివ్వడంలేదు
- ఆమ్ ఆద్మీ పార్టీ కన్వీనర్ అర్వింద్ కేజ్రీవాల్

### ‘ఆప్కో’లో సంక్రాంతి వరకు
# ఆఫర్

40 శాతం డిస్కౌంట్ కు చేనేత అమ్మకాలు

రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత



**అమరావతి**

ఆప్కో అమ్మకాల్లో సంక్రాంతి వరకు ఆఫర్ కొనసాగిస్తామని రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత వెల్లడించారు. ఈ మేరకు మంగళవారం ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. ఆప్కో షో రూమ్ ల ద్వారా 40 శాతం డిస్కౌంట్ కు చేనేత వస్త్రాలు విక్రయించనున్నట్లు మారుతున్న అభిరుచుల దృష్ట్యా ప్రజల్లోనూ చేనేత వస్త్రాల వినియోగంపై మక్కువ పెరుగుతోందన్నారు. ఈ నేపథ్యంలో దసరా, దీపావళి పండుగలను దృష్టిలో పెట్టుకుని ఆప్కో షో రూమ్ ల్లో చేనేత వస్త్రాలను 40 శాతం డిస్కౌంట్ పై విక్రయించిన విషయాన్ని మంత్రి సవిత గుర్తు చేశారు. ప్రజలు, వినియోగదారుల నుంచి వచ్చిన స్పందన నేపథ్యంలో డిస్కౌంట్ అమ్మకాలు వచ్చే సంక్రాంతి వరకూ కొనసాగించాలని నిర్ణయించినట్లు - మిగతా3లో

# కొనసాగుతున్న మావోయిస్టు లొంగుబాట్లు



- తాజాగా 28 మంది సరెండర్
- ఛత్తీస్‌గఢ్‌లో మావోయిస్టు ఉద్యమానికి గట్టి ఎదురుదెబ్బ
- లొంగిపోయిన వారిలో 19 మంది మహిళలు
- వీరిపై రూ. 89 లక్షల రివార్డు ఉన్నట్లు వెల్లడి
- ‘పున మర్గం’ కార్యక్రమం సత్ఫలితాలనిస్తున్నాయన్న అధికారులు
- ఆయుధాలతో సహా పోలీసుల ఎదుట లొంగిపోయిన మావోలు

# నన్ను చాలెంజ్ చేస్తే.. బీజేపీ పునాదులే కదిలిస్తా

స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్‌కు పశ్చిమ బెంగాల్ తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. అధికార తృణమూల్ కాంగ్రెస్ ఇతర ప్రతిపక్షాలు సర్‌కు వ్యతిరేకంగా పోరాడుతున్నాయి. బీజేపీ సర్ ప్రక్రియను ఉపయోగించి ఓటర్లను తొలగిస్తోందని తృణమూల్ ఆరోపిస్తోంది. మంగళవారం జరిగిన ఎస్ఐఆర్ వ్యతిరేక ర్యాలీలో పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ కీలక వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో తనను చాలెంజ్ చేస్తే దేశంలో బీజేపీ పునాదులు కదిలిస్తానని మమత వ్యాఖ్యానించారు. బొంగావ్‌లో జరిగిన ఎస్ఐఆర్ వ్యతిరేక ర్యాలీలో మమతా బెనర్జీ ప్రసంగిస్తూ, రాష్ట్రంలోని మతువా-మెజారిటీ ప్రాంతాలలోని ఓటర్లు పౌరసత్వం (సవరణ) చట్టం ప్రకారం తమను తాము విదేశీయులుగా ప్రకటిస్తే వారిని "వెంటనే జాబితా నుండి తొలగిస్తారు" అని కూడా మమతా బెనర్జీ పేర్కొన్నారు. బీజేపీ రాజకీయంగా తనను ఓడించలేదని గతంలోనే పదిసార్లు చెప్పానని మమత మరోసారి నొక్కి వక్కాణించారు. అంతేకాదు ఎన్నికల కమిషన్ ఇకపై నిష్పాక్షిక సంస్థ కాదు, కానీ బిజెపి కమిషన్‌గా మారిపోయిందంటూ భారత ఎన్నికల సంఘం (ఇసిఐ)పై విమర్శలు గుప్పించారు. 'అక్రమ బంగ్లాదేశీయుల ను" తొలగించడమే లక్ష్యమైతే, బిజెపి పాలిత రాష్ట్రాల్లో ఎస్ఐఆర్ ఎందుకు నిర్వహిస్తు న్నారని మమత ప్రశ్నించారు. అంటే పార్టీ "డబుల్ ఇంజిన్ పాలిత రాష్ట్రాల్లో కూడా చొరబాటుదారులు ఉన్నారని అంగీకరిస్తుందా అని ఆమె ఎద్దేవా చేశారు. తానుఒక దేశంగా బంగ్లాదేశ్‌ను ప్రేమిస్తున్నాననీ తమ భాషా ఒకటేనని చెప్పారు. ఏదో ఒకరోజు తనను కూడా బంగ్లాదేశీ అని పిలుస్తారని విమర్శించారు. ఈ రాష్ట్రం నుంచి ఈ జాబితా ప్రకారమే 2024లో ప్రధాని మోదీ ఓట్లు గెల్చుకున్నారు. మరి



ఆ ఓట్లు తీసేస్తే కేంద్ర ప్రభుత్వం కూడా తొలగించాలా కదా అన్నారు. అసలు సర్ నిర్వహణకు ఎందుకు ఇంత తొందర పడుతున్నారని సీఎం మమత ప్రశ్నించారు. "నేను ఇక్కడ ఉన్నంత వరకు, వారు మిమ్మల్ని వెళ్లగొట్టడానికి నేను అనుమతించను. ఎవరూ మిమ్మల్ని వెళ్లగొట్టలేరు" అంటూ రాష్ట్ర ప్రజలకు భరోసా ఇచ్చారు. ఇక్కడ బంగ్లాదేశీయులే సమస్య అయితే, మధ్యప్రదేశ్ , యుపీలో%ా×=% ఎందుకు నిర్వహిస్తున్నారు? అని మమతా అటు ఈసీపైనా, ఇటు బీజేపీపైనా నిప్పులు చెరిగారు. కాగా ఇటీవలి బిహార్ ఎన్నికల్లో ఎన్డీయే కూటమి ఘన విజయం తరువాత బిహార్ గెలిచేశాం. ఇక పశ్చిమ బెంగాల్ వంతు అని బీజేపీ నేత గిరిరాజ్ సింగ్ వ్యాఖ్యానించిన సంగతి తెలిసిందే. ఈ వ్యాఖ్యలకే కౌంటర్‌గానే మమతీ ప్రతిసవాల్ చేసినట్టుగా భావిస్తున్నారు.

# 5 జోన్లు, 12 మంది లీడర్స్.. బెంగాల్‌పై బీజేపీ ఫోకస్!

బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో విజయదుందుభి మోగించిన కమలం పార్టీ పశ్చిమ బెంగాల్‌పై ఫోకస్ పెట్టింది. వచ్చే ఏడాది ప్రథమార్థంలో జరగనున్న శాసనసభ ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా కసరత్తు ప్రారంభించింది. బిహార్ ఎన్నికలు ముగిసిన వెంటనే బెంగాల్ ఎన్నికల ప్రచార కార్యాచరణ చేపట్టింది. ఎన్నికలకు 5 నెలలు ముందుగానే ప్రచార వ్యూహాన్ని సిద్ధం చేసింది. ఇందులో భాగంగా రాష్ట్రాన్ని ఐదు జోన్‌లుగా విభజించి, ఆరు రాష్ట్రాల నుంచి 12 మంది సీనియర్ నాయకులకు ప్రచార బాధ్యతలు అప్పగించింది. పశ్చిమ బెంగాల్‌లోనూ జంగిల్‌రాజ్‌ను అంతం చేస్తామని బిహార్ ఎన్నికల ఫలితాల అనంతరం ప్రధాని నరేంద్ర మోదీ ప్రకటించారు. బిహార్ విజయం బెంగాల్‌లో గెలుపునకు బాట వేసిందని వ్యాఖ్యానించారు. కేంద్ర జౌళి శాఖ మంత్రి గిరిరాజ్ సింగ్ కూడా ఇదేరకమైన వ్యాఖ్యలు చేశారు. తమ తదుపరి లక్ష్యం బెంగాల్‌లో కాషాయ జెండా ఎగురవేయడమేనని ఉద్ఘాటించారు. బెంగాల్‌లో అరాచక పాలనకు చరమగీతం పాడతామని ప్రతిన బూనారు. వీరి మాటలను బట్టి చూస్తేనే అర్థమవుతుంది.. బెంగాల్ ఎన్నికలను బీజేపీ ఎంత ప్రతిష్టాత్మకంగా తీసుకుందో.



### త్రిముఖ వ్యూహం

బెంగాల్‌లో ఆల్ ఇండియా తృణమూల్ కాంగ్రెస్(టీఎంసీ) పదిహేనేళ్ల పాలనకు ముగింపు పలికి అధికారాన్ని దక్కించుకోవాలన్న పట్టుదలతో ఉంది బీజేపీ. ఇందుకోసం క్షేత్రస్థాయి కార్యాచరణ సిద్ధం చేసినట్టు విశ్వసనీయ వర్గాల సమాచారం. పశ్చిమ బెంగాల్‌ను 5 అధిక ప్రాధాన్యత గల జోన్‌లుగా విభజించి.. ప్రతి జోన్‌కు ఒక మంత్రిని, ఒక సీనియర్ రాజకీయ నాయకుడిని నియమించారు. వీరంతా ఎన్నికల వరకు బెంగాల్‌లోనే మకాం వేస్తారు. బీజేపీ క్షేత్రస్థాయి నెట్‌వర్క్‌ను బలోపేతం చేయడం, బూత్-స్థాయి యంత్రాంగాన్ని ఏకీకృతం చేయడం, తృణమూల్ కాంగ్రెస్ బలమైన కోటల్లోకి ప్రవేశించడం వంటి లక్ష్యాలతో వీరు పనిచేస్తారు. పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికలు వచ్చే ఏడాది ఏప్రిల్-మే నెలల్లో జరగనున్నాయి.

### రాధా-బంగా జోన్ (పురులియా-బర్ధమాన్)

పురులియా, బర్ధమాన్‌లో తమ పార్టీ ఉనికిని పెంచుకోవాలని బీజేపీ భావిస్తోంది. అసెంబ్లీ ఎన్నికల్లోగా సంస్థాగతంగా బలపడాలన్న లక్ష్యాన్ని నిర్దేశించుకుంది. దీంతో ఈ జోన్‌కు ఛత్తీస్‌గఢ్‌కు చెందిన పార్టీ ప్రధాన కార్యదర్శి (ఆర్గనైజేషన్) పవన్ సాయిని పర్యవేక్షుడిగా బీజేపీ అధినాయకత్వం నియమించింది. ఉత్తరాఖండ్ మంత్రి ధన్ సింగ్ రావత్ సహ-పర్యవేక్షుడిగా బాధ్యతలు అప్పగించింది.

### హౌరా-హూగ్లీ-మేదినీపూర్ జోన్

హౌరా-హూగ్లీ పర్యవేక్షణను ఢిల్లీ సంస్థాగత మంత్రి పవన్ రాణా చూసుకుంటారు. ఆయనకు హరియాణాకు చెందిన సీనియర్ సంజయ్ భాటియా సహకారం అందిస్తారు. మేదినీపూర్ బాధ్యతలు ఉత్తరప్రదేశ్ మంత్రి జేపీఎస్ రాథోడ్‌కు కట్టబెట్టారు. టీఎంసీ- బీజేపీ మధ్య ఘర్షణలతో రాజకీయంగా సున్నితమైన ప్రాంతంగా మేదినీపూర్‌ను పరిగణిస్తున్నారు. బీజేపీ నేత సువేందు అధికారి ప్రభావం ఇక్కడ ఎక్కువగా ఉందన్న ప్రచారం జరుగుతోంది.

### కోల్‌కతా మెట్రోపాలిటన్ -సౌత్ 24 పరగణాలు

బీజేపీ అత్యంత కఠినమైన ప్రాంతాలలో ఒకటైన ఈ బెల్ట్‌ను హిమాచల్ ప్రదేశ్‌కు చెందిన బీజేపీ కార్యదర్శి ఎం. సిద్ధార్థన్ పర్యవేక్షిస్తారు. మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి సి.టి. రవి ఆయనతో కలిసి పని చేస్తారు. ఈ జిల్లాల్లో చాలా కాలంగా తృణమూల్ కాంగ్రెస్ ఆధిపత్యం కొనసాగుతోంది. ఈ సారి ఎన్నికల్లో ఎలాగైనా ఇక్కడ పాగా వేయాలని బీజేపీ ప్రయత్నిస్తోంది.

### నబద్వీప్ -నార్త్ 24 పరగణాలు


ఆంధ్రప్రదేశ్ బీజేపీ కార్యదర్శి మధుకర్ నూకల ఈ ప్రాంతంలో కాషాయ పార్టీ ప్రచార బాధ్యతలు చూస్తారు. యూపీ మంత్రి సురేష్ రాణా సహ-ఇన్‌చార్జ్‌గా ఉంటారు. సరిహద్దు జిల్లా అయిన నార్త్ 24 పరగణాలను రాజకీయంగా వ్యూహాత్మక ప్రాంతంగా పరిగణిస్తారు. ఇక్కడ సంస్థాగతంగా బలపడాలని బీజేపీ భావిస్తోంది.

### ఉత్తర బెంగాల్ (మాల్డా-సిలిగురి డివిజన్)

అరుణాచల్ ప్రదేశ్ బీజేపీ కార్యదర్శి అనంత్ నారాయణ్ మిశ్రాకు మాల్డా ప్రాంత పర్యవేక్షణ బాధ్యతలు అప్పగించారు. కర్ణాటకకు చెందిన అరుణ్ బిన్నాడి.. సిలిగురి ప్రాంతం బాధ్యతలు నిర్వహిస్తారు. బీజేపీ సాంప్రదాయ మద్దతు స్థావరాలలో ఒకటిగా పరిగణించబడే ఉత్తర బెంగాల్ ప్రాంతం అంతటా మాజీ కేంద్ర మంత్రి కైలాష్ చౌదరి చురుకైన పర్యవేక్షక పాత్రను పోషించనున్నారు.

# డీజీసీఏ కీలక నిర్ణయం... పైలట్లు, సిబ్బందికి 'ఫాటిగ్ ట్రైనింగ్' తప్పనిసరి

విమాన భద్రతను మరింత పటిష్టం చేసే దిశగా డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డీజీసీఏ) కీలక ఆదేశాలు జారీ చేసింది. పైలట్లు, క్యాబిన్ సిబ్బందితో పాటు విమాన షెడ్యూళ్లను ప్లాన్ చేసే సిబ్బందికి కూడా ఏటా ఫాటిగ్ మేనేజ్‌మెంట్‌పై (అలసట నిర్వహణ) శిక్షణను తప్పనిసరి చేసింది. ఇటీవల కాలంలో విమాన సిబ్బంది పని గంటలు పెరగడం, వారి అలసట భద్రతపై ప్రభావం చూపుతుందన్న ఆందోళనల నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకుంది. ఈ కొత్త నిబంధనల ప్రకారం, ప్రతీ విమానయాన సంస్థ తమ రెగ్యులర్ గ్రౌండ్ ట్రైనింగ్‌లో భాగంగా ఏటా కనీసం ఒక గంట ప్రత్యేక శిక్షణ ఇవ్వాలి. ఇందులో విమాన ప్రయాణ గంటలు, డ్యూటీ పరిమితులు, తప్పనిసరి విశ్రాంతి నియమాలతో పాటు, నిద్రకు సంబంధించిన శాస్త్రీయ అంశాలు, శరీర గడియారాన్ని (బాడీ క్లాక్) ప్రభావితం చేసే అంశాలు, అలసట పనితీరుపై ఎలా ప్రభావం చూపుతుందనే విషయాలపై అవగాహన కల్పిస్తారు. సిబ్బంది తమ అలసట గురించి ఫిర్యాదు చేసేందుకు పారదర్శకమైన వ్యవస్థను, వాటిని సమీక్షించి దిద్దుబాటు చర్యలు సూచించేందుకు ఒక స్వతంత్ర ఫాటిగ్ రివ్యూ కమిటీని ఏర్పాటు చేయాలని కూడా డీజీసీఏ ఎయిర్‌లైన్స్‌ను ఆదేశించింది. ఎంతమంది సిబ్బందికి శిక్షణ ఇచ్చారు, ఎన్ని అలసట ఫిర్యాదులు వచ్చాయి, వాటిలో ఎన్నింటిని స్వీకరించారు, ఎందుకు తిరస్కరించారు అనే వివరాలతో ప్రతీ మూడు నెలలకు ఒకసారి తమకు నివేదిక పంపాలని స్పష్టం చేసింది. గత జులైలో జరిపిన ఆడిట్‌లో కొన్ని విమానయాన సంస్థలు అలసటకు సంబంధించిన నిబంధనలను సరిగ్గా పాటించడం లేదని డీజీసీఏ గుర్తించింది. పైలట్ సంఘాలు కూడా రాత్రిపూట ల్యాండింగ్‌లు పెంచడం భద్రతకు ముప్పు అని హెచ్చరించాయి. గతంలో వారపు విశ్రాంతిని 48 గంటలకు పెంచుతూ డీజీసీఏ తీసుకున్న నిర్ణయాన్ని కొన్ని సంస్థలు వ్యతిరేకించినా, ఢిల్లీ హైకోర్టు ఆదేశాలతో అవి అమలయ్యాయి. ఈ నేపథ్యంలో, సిబ్బంది సంక్షేమానికి పెద్దపీట వేస్తూ, అలసట వల్ల తలెత్తే ముప్పును ముందుగానే నివారించే లక్ష్యంతో డీజీసీఏ ఈ కొత్త నిబంధనలను తీసుకొచ్చింది.



## ఈ నెల 30న అఖిలపక్ష భేటీ



ఢిల్లీ: పార్లమెంట్ శీతాకాల సమావేశాల కోసం కేంద్ర ప్రభుత్వం అన్ని ఏర్పాట్లను పూర్తి చేసింది. డిసెంబర్ 1 నుంచి ప్రారంభమయ్యే ఈ సమావేశాలు మొత్తం 19వ తేదీ వరకు కొనసాగనున్నాయి. ఈ కాలంలో 15 సిట్టింగ్‌లు నిర్వహించేందుకు షెడ్యూల్ ఖరారు చేసింది. ఈ నేపథ్యంలో సమావేశాలు ఎటువంటి అంతరాయం లేకుండా జరగాలని భావించిన కేంద్రం.. నవంబర్ 30న అఖిలపక్ష సమావేశం నిర్వహిం చనుంది. పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు నేతృత్వంలో జరిగే ఈ భేటీలో.. ప్రభుత్వం ప్రవేశపెట్టబోయే బిల్లులపై, చర్చకు వచ్చే ముఖ్య అంశాలపై, విపక్షాల సహకారం అవసరంపై చర్చించనుంది. అయితే త్వరలో జరగనున్న పార్లమెంట్ సమావేశాలు వాడీవేడీగా సాగే అవకాశం ఉందని తెలుస్తోంది. అందుకు 12 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో ఎన్నికల సంఘం చేపట్టిన ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమంపై విపక్షాలు తీవ్ర అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నాయి. ఈ అంశాన్ని పార్లమెంట్‌లో బలంగా లేవనెత్తి, ప్రభుత్వాన్ని ప్రశ్నించేందుకు విపక్షాలు సిద్ధమవుతున్నాయి.

## మేం సంపద కోసం అధికారంలోకి రాలేదు



తాము నిజాయితీగా ప్రభుత్వాన్ని నడుపుతున్నామని ఆమ్ ఆద్మీ పార్టీ కన్వీనర్ అర్వింద్ కేజ్రీవాల్ అన్నారు. పంజాబ్ లోని ఆనంద్‌పూర్ సాహిబ్ లో జరిగిన బహిరంగసభలో ఆయన మాట్లాడారు. ఇన్ని నిధులు ఎక్కడి నుంచి వస్తున్నాయని ప్రజలు అడుగుతున్నారని, ప్రభుత్వ నిధులను పూర్తిగా ప్రజల కోసమే వినియోగిస్తున్నామని, ఒక్క రూపాయి కూడా దుర్వినియోగం కానివ్వడంలేదని చెప్పారు. తాము గురు మహరాజ్ సాహిబ్ మార్గంలో నడుస్తున్నామని, తప్పుచేసి ఉంటే ఆయన తమను శిక్షిస్తారని అన్నారు. తాము అధికారంలోకి వచ్చింది డబ్బు సంపాదించడం కోసం కాదని, మంచి పేరు సంపాదించడం కోసమని కేజ్రీవాల్ అన్నారు. తాము పెద్దపెద్ద బంగ్లాలు నిర్మించుకోవడం కోసం రాలేదని, గురు మహరాజ్ ఆశీర్వాదాల కోసం వచ్చామని తెలిపారు.

## కొనసాగుతున్న మావోయిస్టు లొంగుబాట్లు



ఛత్తీస్‌గఢ్‌లోని బస్తర్ రేంజ్‌లో మావోయిస్టు ఉద్యమానికి మరో గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ప్రభుత్వం నిర్వహిస్తున్న 'పున మర్గం'(పునరావాసం నుంచి పునరుజ్జీవనం) కార్యక్రమంలో భాగంగా, మంగళవారం నారాయణ్‌పూర్ జిల్లాలో 28 మంది మావోయిస్టులు లొంగిపోయారు. వీరిలో 19 మంది మహిళలు ఉండగా, అందరిపైనా కలిపి మొత్తం రూ. 89 లక్షల రివార్డు ఉందని అధికారులు వెల్లడించారు. హింసను వీడి జనజీవన స్రవంతిలో కలిసేందుకు వీరు ఈ నిర్ణయం తీసుకున్నారు. కేంద్రం, ఛత్తీస్‌గఢ్ రాష్ట్ర ప్రభుత్వం, బస్తర్ పోలీసులు, స్థానిక యంత్రాంగం, భద్రతా దళాలు సంయుక్తంగా ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నాయి. ఈ ప్రాంతంలో శాంతి స్థాపన, అభివృద్ధి లక్ష్యంగా ఈ చర్యలు చేపట్టినట్లు అధికారులు తెలిపారు. లొంగిపోయిన వారిలో మాద్ డివిజన్ డీవీసీఎం, పీఎల్‌జీఏ కంపెనీ నెం. 06 మిలిటరీ సభ్యుడు, ఏరియా కమిటీ సభ్యుడు, టెక్నికల్ టీమ్ సభ్యుడు, మిలిటరీ ప్లాటూన్ సభ్యులు, సప్లై టీమ్ సభ్యులు వంటి పలు స్థాయిలకు చెందిన వారు ఉన్నారు. లొంగిపోయిన వారిలో ముగ్గురు ఒక ఎస్ఎల్ఆర్, ఒక ఇన్సాస్, ఒక .303 రైఫిల్‌తో సహా ఆయుధాలను భద్రతా దళాలకు అప్పగించారు. ఈ పరిణామంతో 2025లో ఇప్పటివరకు జిల్లాలో మొత్తం 287 మంది మావోయిస్టు క్యాడర్లు లొంగిపోయారని నారాయణ్‌పూర్ ఎస్పీ రాబిన్సన్ గుడియా తెలిపారు. గత 50 రోజుల్లోనే బస్తర్ వ్యాప్తంగా 512 మంది మావోయిస్టు క్యాడర్లు హింసను వీడి జనజీవన స్రవంతిలో చేరారని బస్తర్ రేంజ్ ఐజీ సుందర్‌రాజ్ పత్తిలింగం పేర్కొన్నారు. మావోయిస్టు అగ్ర నాయకులు దేవ్‌జీ, రామ్‌దర్‌లకు కూడా లొంగిపోవడం తప్ప మరో మార్గం లేదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ ప్రతిష్ఠా మామ్‌గయ్, ఐటీబీపీ, బీఎస్ఎఫ్ కమాండర్లు, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## భారతీయ నాగరికతకు ఈ జెండా పునర్జీవం: ప్రధాని మోదీ




అయోధ్య: అయోధ్య రామాలయ ధ్వజారోహణ కార్యక్రమంలో పాల్గొన్న ప్రధాని మోదీ ఇవాళ దేశ ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. ధర్మ ధ్వజం కేవలం జెండా మాత్రమే కాదు అని, భారతీయ నాగరికతకు పునర్జీవంగా ఈ పతాకం నిలుస్తుందని అన్నారు. కాషాయ జెండా సూర్యవంశానికి చిహ్నామని, ఓం అక్షరం.. కోవింద వృక్షం .. రామరాజ్యానికి సంకేతంగా నిలుస్తుందన్నారు. సంకల్పానికి, సక్సెస్‌కు ఈ జెండా చిహ్నామన్నారు. వందేళ్ల పోరాటానికి.. రాబోయే వేల శతాబ్దాలకు ఈ జెండా రాముడి విలువలను చాటుతుందన్నారు. సత్యమే ధర్మం అని ప్రధాని మోదీ అన్నారు. వివక్ష, బాధ ఉండకూడదని, శాంతి.. సంతోషం ఉండాలన్నారు. పేదరికం ఉండకూడదని, ఎవరూ నిస్సహాయంగా ఉండరాదన్నారు. గుడికి రాలేని వారు, గుడిపై ఎగురుతున్న జెండాను చూసినా.. వారికి అంతే పుణ్యం దక్కుతుందని మన గ్రంథాలు చెబుతాయని, చాలా దూరం నుంచి కూడా జెండాను చూసి రామ్‌లల్లా పుట్టిన ప్రదేశం ఇదే అన్న ప్రేరణ పొందవచ్చు అన్నారు. ఈ అద్భుతమైన సందర్భంలో కోట్లాది మంది రామ భక్తులకు హృదయ పూర్వక గ్రీటింగ్స్ చెబుతున్నట్లు ప్రధాని మోదీ వెల్లడించారు. రామాలయ నిర్మాణం కోసం సహకరించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. రామాలయ నిర్మాణంలో పాల్గొన్న ప్రతి ఒక్క కార్మికుడు, కళాకారుడు, ప్లానర్, ఆర్కిటెక్ట్, వర్కర్‌కు ప్రధాని మోదీ అభినందనలు తెలిపారు.

# రాష్ట్రానికి వ్యవసాయ రంగమే ఆర్థిక మూల స్తంభం

**తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి మొరంపూడి శ్రీనివాస రావు**

చాట్రాయి మండల, రిపోర్టర్ చంద్రశేఖర్ (శుభోదయం న్యూస్):





ఏలూరు జిల్లా చాట్రాయి మండలం లో రాష్ట్ర ఆర్థిక సాధానికి మూలస్థంభం వ్యవసాయ రంగమే అని ఏలూరు జిల్లా తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి మోరంపూడి శ్రీనివాస రావు అన్నారు. మంగళ వారంఉదయం చాట్రాయి మండలం, చను బండ గ్రామం లో "రైతన్నా! మీకోసం" కార్యక్రమం వీఏఏ నాగమణి, ఐసీఆర్పీ మాధవి, ఎల్ఏస్ఏ పవన కుమారి ల ఆధ్వ ర్యంలో కూటమి నాయ కులు అతిధులుగా నిర్వ హించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వీఏఏ నాగమణి అన్నదాత సుఖీభవ – పీఎం కిసాన్ నిధులు మీ ఖాతాలో జమ అయ్యాయా? లేదా? అని వివరాలు అడిగి యాప్ లో నమోదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ రానున్న 5 సంవ త్సరాల్లో రైతును రాజు ను చేసేందుకు నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటలు, అగ్రి టెక్, ఫుడ్ ప్రాసెసింగ్, ప్రభుత్వం నుంచి మద్దతు అనే 5 విధానాలతో కూటమి ప్రభుత్వం కార్యాచరణ అమలు చేస్తోందని మోరంపూడి శ్రీనివాసరావు కొనియాడారు. వ్యవసాయం, ఉద్యాన, పశుసంవర్ధక మత్యరంగాలు రాష్ట్ర జీఎస్డీపీ లో 35 శాతం వరకు వాటా అందిస్తూ రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను ముందుకు నడిపిస్తోందని, అందువల్ల ఈ రంగాన్ని పరి పుష్టం చేయడం కూటమి ప్రభుత్వ ప్రథమ కర్త వ్యంగా చంద్ర బాబు భావించి మన రాష్ట్రాన్ని ప్రగతిపథంలోముందుకు నడిపించడానికి కృషి చేస్తున్నారని మోరంపూడి శ్రీనివాసరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతన్నా!మీకోసం కర పత్రాలను రైతులకు పంచారు. ఈ కార్యక్రమంలో చీదిరాల మారేశ్వర రావు, కందుల కృష్ణ, నక్కా రాము,గుడిమళ్ళ బ్రహ్మయ్య ములగలపాటి శ్రీను విస్సంపల్లి రాజా ముద్దుల శ్రీని వాసరావు, జోగు వెంక టేశ్వర రావు, దుర్గారా వు, నారాయణరావు, కూటమి నాయకులు, రైతులు పాల్గొన్నారు.

# బడా కార్పోరేట్ల లాభాల కోసమే 2025 కేంద్ర విత్తన చట్టం

**- ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం విమర్శ**

ఏలూరు జిల్లా ప్రతినిధి -ప్రసాద్ (శుభోదయం న్యూస్):

బడా కార్పొరేట్ విత్తన కంపెనీల లాభాల కోసమే కేంద్ర ప్రభుత్వం "2025 విత్తన చట్టం" ముసాయిదా ఉందని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి కె. శ్రీనివాస్ తీవ్రంగా విమర్శించారు. మంగళవారం ఏలూరు అన్నే భవనంలో కేంద్ర విత్తన చట్టం ముసాయిదాపై ఆయన మాట్లాడారు. ఈ ముసాయిదాపై సూచనలు, అభ్యంతరాలు, సలహాలు డిసెంబర్ 11వరకు పంపిచాల్సిందిగా కేంద్ర ప్రభుత్వం కోరిందని చెప్పారు. చట్టాన్ని పరిశీలిస్తే కార్పొరేట్ సంస్థలకు రైతుల నుండి వేలకోట్ల రూపాయలు లాభాలు కొల్లగొట్టేందుకే నూతన విత్తన చట్టం తీసుకు వస్తున్నట్లు స్పష్టమౌతున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. 2004లో నాటి కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్ లో ప్రవేశ పెట్టిన ముసాయిదా చట్టానికి 2010లో, 2019లో సవరణలు చేసినప్పటికీ నేటికి ఆమోదం పొందలేదని, తిరిగి 2025 విత్తన ముసాయిదా చట్టాన్ని తెచ్చారని చెప్పారు. ఈ ప్రతిపాదిత చట్టంలో కేంద్ర విత్తన కమిటీకి చైర్మెన్ సహా మరో 27 మందిని ఎన్నుకోవాలన్నారు. షెడ్యూల్ 1 పార్ట్ ఎ లో చూపిన నామినేట్ కమిటీలో మెజార్టీ కార్పోరేట్ సంస్థలకు అనుకూలంగా ఉన్న వారినే నియమిస్తారన్నారు. అలాగే సెక్షన్ 9 ప్రకారం రిజిస్ట్రేషన్ కమిటీ మరియు సబ్ కమిటీలు, సెక్షన్ 10 ప్రకారం వేసే రాష్ట్ర విత్తన కమిటీల ఎంపికలో పారదర్శకత లేదని విమర్శించారు. ప్రభుత్వానికి అనుకూలంగా ఉన్న వారినే ఎన్నుకుంటారన్నారు.1966 విత్తన దిగుమతి చట్టం, దాని సవరణ చట్టం 1986 తర్వాత దేశంలోను, రాష్ట్రాలలోను విత్తనోత్పత్తి పెరిగి ప్రస్తుతం అనేక దేశాలకు ఎగుమతి చేస్తున్నామని వివరించారు. టాటా, బిర్లా, ఐటిసి లాంటి సంస్థలే కాక విదేశీ కార్పోరేట్ సంస్థలైన మోన్సాంటో,బేయర్, డూ–పాయింట్, సింజెంటా, కార్గిల్ సంస్థలు విత్తన రంగంపై పూర్తి పట్టు కలిగి ఉన్నాయన్నారు. విత్తన ధరలను ఇష్టారీతిగా పెంచటం, నాణ్యత లేని విత్తనాలను, పాలినేషన్ తక్కువ ఉన్న విత్తనాలను రైతులకు అంటగట్టి లాభాలు సంపాదిస్తున్నారన్నారు. రైతుల పంటల ఉత్పాదకతను దెబ్బతీస్తున్నారని చెప్పారు. వీటి నియంత్రణకు గత ప్రభుత్వాలు జంకి విత్తన చట్టం తేవడానికి ముందుకు రాలేదన్నారు. వాస్తవానికి విత్తన చట్టం రాజ్యాంగం రీత్యా రాష్ట్ర జాబితాలోనిదని చెప్పారు. ప్రస్తుత ముసాయిదాలో సెక్షన్ 16 (3) ప్రకారం విత్తనాలను వాణిజ్యపరంగా రైతులకు విడుదల చేయటానికి దేశంలోనూ, ఇతర దేశాలలోనూ పరిశోధనలు చేయవచ్చని చెప్పిందన్నారు. దేశంలో 7 వాతావరణ జోన్స్ ఉన్నాయని, ఆ జోన్లలో విత్తన పరిశోధన జరిపిన విత్తనాలే రైతులకు ఉపయోగపడ్డాయని, విదేశీ వాతావరణంలో జరిగిన ప్రయోగాలు ఉపయోగపడవు అని వివరించారు. గతంలో బిటి విత్తనాల వలన రైతులు నష్టపోయారని, తిరిగి విదేశీ టెక్నాలజీకే అవకాశం కల్పిస్తున్నారని విమర్శించారు.కంపెనీలు నాణ్యత లేని విత్తనాలు సరఫరా చేస్తే లైసెన్సులు రద్దు చేయటం, జైలు శిక్షలు విధించటం లాంటి పెనాల్టీలు ముసాయిదాలో లేకపోవడం వలన రైతులకు నష్టం జరుగుతుందని చెప్పారు.



అమెరికా లాంటి సామ్రాజ్య వాద దేశాల ఒత్తిడికి లొంగి విత్తన చట్టం రూపొందించినట్లు తెలుస్తోందన్నారు.రైతుల ప్రయోజనాలకు అనుకూలంగా, దేశీయ టెక్నాలజీని వినియోగించి వాతావరణ జోన్లలో ప్రయోగాలు, పరిశోధనలు చేసి రైతులకు అందించే విధంగా విత్తన చట్టాన్ని రూపొందించాలని డిమాండ్ చేశారు. విత్తన నాణ్యతపై, జెర్మినేషన్ పై స్పష్టత ఉండాలన్నారు. రాష్ట్రాల స్థాయిలో నిపుణులతో సమావేశాలు ఏర్పాటు చేసి విత్తన చట్ట ముసాయిదాను రూపొందించాలని కోరారు. కార్పోరేట్ సంస్థలు ఇప్పటికే రైతులను విత్తనాల నుండి మార్కెట్ వరకు ఏటా వేల కోట్లు దోచుకుంటున్నాయని,అందుకు అవకాశం లేకుండా నూతన విత్తన చట్టం ద్వారా రైతులకు రక్షణ కల్పించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు.

# కట్టుతప్పుతున్న ఎమ్మెల్యేలు

**విజయవాడ :** 2024 అసెంబ్లీ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ (టీడీపీ), జనసేన, బీజేపీ కూటమి 164 సీట్లతో అధికారంలోకి వచ్చింది. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ (వైసీపీ) కేవలం 11 సీట్లతో ప్రతిపక్షంగా మిగిలింది. ప్రతిపక్ష హోదా ఇవ్వలేదని జగన్ అసెంబ్లీకి రావడం మానేశారు. ఈ "బలహీన ప్రతిపక్షం" కూటమి ప్రభుత్వానికి "సమస్యగా" మారిన సూచనలు కనిపిస్తున్నాయి. తమకు "ఎదురు లేదని" ఎమ్మెల్యేలు కట్టుతప్పుతున్నారు. 2024 ఎన్నికల్లో వైసీపీ 151 సీట్ల నుంచి 11 సీట్లకు పడిపోవడం రాష్ట్ర రాజకీయాలను పూర్తిగా మార్చేసింది. అవినీతి ఆరోపణలు, పాలనలో ఘోరాలు, రైతులు, మహిళలు, యువతలో అసంతృప్తి కారణంగా వైసీపీ ఘోరంగా ఓడిపోయింది. వైసీపీకి ప్రతిపక్ష హోదాకు అవకాశం లేకపోవడం వల్ల.. అసెంబ్లీ రూల్స్ ప్రకారం 10% సీట్లు అవసరం అయినా రాకపోవడం వల్ల "సైలెంట్ ఓపోజిషన్" స్థితిని సృష్టించింది. ప్రతిపక్ష బలహీనత ప్రభుత్వానికి "ఫ్రీ పాస్" ఇస్తోంది. వైసీపీ ఎమ్మెల్యేలు అసెంబ్లీ రాకపోవడం, హౌస్ కమిటీల్లో ఉండకపోవ ఫలితంగా, ప్రభుత్వ నిర్ణయాలపై రాజ్యాంగ వేదికపై ప్రశ్నించడం తగ్గిపోయింది."సరైన ప్రతిపక్షం లేకపోవడం" కూటమి ప్రభుత్వానికి రెండు వైపులా సమస్యలు సృష్టిస్తోంది. ఎదురు లేకపోవడం వల్ల ప్రభుత్వం సులభంగా రీఫార్మ్స్ అమలు చేస్తోంది. జనసేన, బీజేపీలు కూటమి భాగస్వాములు కావడం వల్ల అంతర్గత విమర్శలు తక్కువ. కానీ ప్రతిపక్షం లేకపోవడం "అకౌంటబిలిటీ"ను తగ్గిస్తుంది. వైసీపీ అసెంబ్లీకి రాకపోవడం పార్లమెంటరీ డెమాక్రసీకి దెబ్బ అనుకోవచ్చు. బలమైన ప్రతిపక్షం లేకపోవడం ప్రభుత్వాన్ని "అబ్యూజ్ ఆఫ్ పవర్"కు ప్రేరేపిస్తుంది. ఇప్పుడు అదే జరుగుతున్న సూచనలు కనిపిస్తున్నాయి. ప్రతిపక్ష బలహీనత వల్ల కొంతమంది ఎమ్మెల్యేలు "కట్టుతప్పుతున్నారన్న" ఆరోపణలుపెరిగాయి. ఎదురు లేకపోవడం వల్ల "చెక్స్ అండ్ బాలెన్సెస్" లేకపోవడం అనైతికతకు దారి తీస్తుంది. ప్రతిపక్షం లేకపోవడం వల్ల ఎమ్మెల్యేలు "సెల్ఫ్–సర్వింగ్" మోడ్‌లోకి వెళ్లారు.అందుకే ఎమ్మెల్యేలపై ఆరోపణలు వస్తున్నాయి. టీడీపీతో పాటు జనసేన పార్టీ ఎమ్మెల్యేలు కూడా కొంత మంది ప్రత్యేకంగా దందాలు చేస్తున్నారన్న విమర్శలు



వస్తున్నాయి. స్వయంగా చంద్రబాబు, పవన్ కల్యాణ్ ఎమ్మెల్యేల తీరుపై హెచ్చరికలు జారీ చేస్తున్నారు. అయితే వారిలో ఎంత మంది పట్టించుకుంటున్నారో లేదో స్పష్టత లేదు. ఎమ్మెల్యేల వల్ల ప్రభుత్వానికి ఎంతో ఇబ్బంది ఏర్పడే అవకాశాలు కనిపిస్తున్నాయి.ప్రతిపక్షం లేకపోవడం వల్ల "ఇన్‌ఫైటింగ్" పెరిగే అవకాశం కనిపిస్తోంది. టీడీపీ–జనసేన మధ్య ఇలాంటివి తరచూ కనిపిస్తున్నాయి. ప్రభుత్వంలో ఉన్నప్పుడు వివిధ అంశాలపై వేర్వేరు అభిప్రాయాలు సహజమే కానీ.. అవి ప్రతిపక్షం లేకపోవడం వల్ల రావడం సమస్యలు సృష్టిస్తుంది. ప్రతిపక్షం లేకపోవడం వల్ల అకౌంటబిలిటీని తగ్గించి, అనైతిక ప్రవర్తనలకు దారి తీస్తోంది. ఎమ్మెల్యేలు "ఎదురు లేదని" లాభపడుతున్నారనే ఆరోపణలు నిజమవుతున్నాయి. ఇది లాంగ్–టర్మ్‌లో ప్రభుత్వానికి బూమరాంగ్ అవుతుంది. అందుకే కూటమి ప్రభుత్వం జాగ్రత్త పడాల్సిన అవసరం కనిపిస్తోంది.

## మన సంస్కృతి, నాగరికత.. దేశానికి పునాది వంటివి..

-మొదటిపేజీ తరువాయి

వంటి వ్యక్తులు చాకచక్యంగా ప్రణాళిక చేసి అమలు చేశారని చెప్పారు. వారు ఇంగ్లీషును సృష్టించడమే లక్ష్యంగా పెట్టుకున్నాడని, మన సొంత వారసత్వం గురించి సిగ్గుపడటం నేర్పిన మేధో.. సాంస్కృతిక బానిసత్వానికి ఒక బ్లూప్రింట్ వంటి వారని అభివర్ణించారు. వలసవాదులు భౌతికంగా వెళ్లిపోయిన చాలా కాలం తర్వాత కూడా.. ఈ వలస మనస్తత్వానికి సంబంధించిన హ్యాంగోవర్ ఇప్పటికీ కొనసాగుతోందన్నారు. ప్రధాని నరేంద్రమోదీ నాయకత్వంలో మన సొంత గుర్తింపును తిరిగి పొందేందుకు.. నిర్ణయాత్మక చొరవ తీసుకున్నందుకు సంతోషంగా ఉందని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అన్నారు. రేస్‌కోర్స్ రోడ్ పేరును లోక్ కళ్యాణ్ మార్గ్‌గా మార్చడం ప్రజల దృష్టిని సంక్షేమం వైపు మారుస్తుందన్నారు. ఈరోజు శ్రీరామ జన్మభూమి ఆలయంలో ధ్వజారోహణం (జెండా ఎగురవేయడం) కార్యక్రమం.. సాంస్కృతిక పునరుజ్జీవనం, నాగరికత ధృవీకరణను సూచిస్తుందని చెప్పారు. మనందరిలో భారత్ భవిష్యత్తు ఉందని.. మన మూలాలతో తిరిగి కనెక్ట్ అవుదామని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పిలుపునిచ్చారు.

## 'ఆప్కో'లో సంక్రాంతి వరకు ఆఫర్

-మొదటిపేజీ తరువాయి

తెలిపారు. డిస్కౌంట్ లో అమ్మకాలతో అటు ప్రజలకు చేనేత వస్త్రాలను మరింత చేరువ చేసే అవకాశం కలుతోందన్నారు. అదే సమయంలో చేనేత వస్త్రాల విక్రయాల పెరుగుదలతో నేతన్నలకు ఆర్థిక భరోసాతో కూడిన ఉపాధి లభిస్తోందని తెలిపారు. 40 శాతం డిస్కౌంట్ కు ఆప్కో షో రూమ్ ల ద్వారా చేనేత వస్త్రాలను విక్రయించడం వల్ల అమ్మకాలు సైతం పెరిగినట్లు మంత్రి సవిత వెల్లడించారు. డిస్కౌంట్ ఇవ్వడానికి ముందు రాష్ట్ర వ్యాప్తంగా ఆప్కో షో రూమ్ ల ద్వారా రోజుకు సరాసరి రూ.3 లక్షల చొప్పున విక్రయాలు జరిగేవన్నారు. 40 శాతం డిస్కౌంట్ తో అమ్మకాలు ప్రారంభించిన తరవాత రోజువారీ అమ్మకాలు రూ.9 లక్షలకు పెరిగినట్లు మంత్రి సవిత తెలిపారు. డిస్కౌంట్ విక్రయాలతో పాటు చేనేత వస్త్రాల కొనుగోలుకు ప్రజలు ఆసక్తి చూపుతున్నారన్నారు. ప్రస్తుత ట్రెండ్ ను దృష్టిలో పెట్టుకుని చిన్నారులతో పాటు ఆయా వయస్సుల వారికి అవసరమైన రెడీ మేడ్ చేనేత వస్త్రాలను ఆప్కో షో రూమ్ ల్లో విక్రయిస్తున్నామన్నారు. దీంతో చేనేత వస్త్రాల కొనుగోలు పెరిగినట్లు మంత్రి సవిత తెలిపారు. చేనేత వస్త్రాల అమ్మకాలు పెంచేలా సీఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం అన్ని ప్రణాళికలు రూపొందిస్తోందని మంత్రి సవిత తెలిపారు. దీనిలో భాగంగా రాష్ట్రంలోని ప్రధాన నగరాల్లో చేనేత బజార్లు, ఎగ్జిబిషన్లు నిర్వహిస్తున్నామన్నారు. ఇప్పటికే విజయవాడ, గుంటూరు, రాజమండ్రిలో చేనేత ఎగ్జిబిషన్లు నిర్వహించిన విషయాన్ని మంత్రి గుర్తు చేశారు. త్వరలో విశాఖ, కర్నూలు, కడప వంటి నగరాలతో పాటు ఇతర జిల్లా కేంద్రాల్లోనూ చేనేత ఎగ్జిబిషన్లు, బజార్లు నిర్వహించేలా చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి సవిత ఆ ప్రకటనలో తెలిపారు.

## నేనున్నాను..'

-మొదటిపేజీ తరువాయి

'నేనున్నాను' అంటూ భరోసాతో పాటు ధైర్యాన్ని కల్పించారు.

పులివెందుల చుట్టుపక్కల వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన వారిని ఆప్యాయంగా పలకరించిన వైఎస్ జగన్.. వారి యోగక్షేమాలు తెలుసుకుని, వారి సమస్యలు ఓపిగ్గా విన్నారు. వారికి భరోసా కల్పించారు. స్వయంగా పరిష్కరించగల వాటికి తక్షణమే స్పందించారు. వారి సమస్య పరిష్కారానికి ఏం చెయ్యాలో పక్కనే ఉన్న కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డికి సూచించారు.

ప్రభుత్వం నుంచి తమకు ఎలాంటి మేలు ఒకటి కూడా జరగలేదని వచ్చిన వారంతా తమ గోడు వెళ్ళబోసుకున్నారు. అన్ని వర్గాలకు వైఎస్సార్‌సీపీ అండగా ఉంటుందని భరోసానిచ్చిన వైఎస్ జగన్, వారి పక్షాన ప్రభుత్వాన్ని నిలదీస్తామన్నారు.

గోడు వెల్లబోసుకున్న రైతులు

వరుస తుపాన్లు, వర్షాలతో తాము అల్లాడిపోతున్నా చంద్రబాబు ప్రభుత్వం నుంచి కనీస సాయం కూడా అందడం లేదని ఈ సందర్భంగా పలువురు రైతులు తమ ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో తామంతా భరోసాగా బ్రతికామని, కానీ ఇప్పుడు వ్యవసాయం అంటేనే అన్నదాతలు భయపడే పరిస్థితికి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. రైతు సంక్షేమాన్ని గాలికొదిలేసిన ప్రభుత్వంపై రైతుల తరుపున పోరాడతామని.. వారికి అండగా ఉంటామని జగన్ భరోసానిచ్చారు.

మేం సీట్లు కోల్పోయాం: వైద్య విద్యార్థులు

చంద్రబాబు సర్కార్ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణపై పలువురు వైద్యవిద్యార్థులు వైఎస్?జగన్‌ను కలిసి వాపోయారు. పులివెందుల, పాడేరుతో మరో వంద సీట్లు వచ్చేవని.. అయితే కూటమి సర్కార్ నిర్ణయంతో సీట్లు కోల్పోయామని జగన్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా ఒక్క మార్కుతో సీటు కోల్పోయానని చరణ్ అనే విద్యార్థి ఆవేదన వ్యక్తం చేశాడు. దీంతో కేంద్రం దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేస్తానని జగన్ భరోసా ఇచ్చారు.

## కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు సమాధానం చెప్పాల్సిన బాధ్యత ఎంతైనా ఉంది

**ఆంధ్రప్రదేశ్ ఇండిపెండెంట్ జర్నలిస్టు అసోసియేషన్ అధ్యక్షులు యం.రాజా**

శుభోదయం న్యూస్:



ఏపీ రాష్ట్రంలో ఎన్నడూ లేని కని విని ఎరగని అర్హతలు పెట్టి జర్నలిస్టుల మనోభావాలు దెబ్బతింటున్నాయి..?? గతంలో కేబుల్ నెట్వర్క్ ఛానల్స్ కి పర్మిషన్ ఎలా ఇచ్చారు..?? కేబుల్ చానల్స్ కి పోస్టల్ లైసెన్స్ చెల్లుబాటు కానప్పుడు కేబుల్ చానల్స్ కి పోస్టల్ లైసెన్స్ పేరుతో గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఎలా ఇచ్చారో సమాధానం సమాధానం చెప్పాల్సిన బాధ్యత ఎంత అని ఉంది అని భావిస్తున్న కేబుల్ ఆపరేటర్ ..??మినిస్ట్రీ ఆఫ్, ఇన్ఫర్మేషన్ అండ్ బ్రాడ్కాస్టింగ్ లైసెన్స్ ఎలా ఇచ్చారు.?? ఏపీ ఫైబర్ నెట్వర్క్ లో నడుస్తానే ఆ ఛానల్ కి అక్రిడేషన్ ఉంటుందా..?? లక్షలు రూపాయలు పెట్టు పెట్టుబడి పెట్టుకొని వేయించి కేబుల్ కనెక్షన్ లకు తీవ్ర అన్యాయం జరుగుతున్నట్టు తెలుస్తుంది... పల్నాడు జిల్లాలోని ఉన్న కేబుల్ నెట్వర్క్ పై చానల్స్ ప్రసారం చేస్తున్నారో.. వారికి ఎంత మేర అర్హతలు ఉన్నాయో బ్రాడ్కాస్టింగ్ పర్మిషన్ ఉందా లేదా, ఎమ్మెస్ ఓ లెటర్ ఉందా లేదా, అసలు ఎందుకు బ్రాడ్కాస్టింగ్ పర్మిషన్స్.?? పోస్టల్ లైసెన్స్, లేబర్ లైసెన్స్, బ్రాడ్కాస్టింగ్ లైసెన్స్, ట్రేడ్ మార్క్ పర్మిషన్స్, ఎన్ని సంవత్సరాలు బట్టి బుల్ టెన్స్ ప్రసారం చేస్తున్నారు, ఐటి రిటర్న్లు ఉన్నాయా లేదా.? కేబుల్ చానల్స్ కి జిఎస్టి పే చేస్తున్నారా లేదా..? కరెంటు ఎకౌంటు ఉందా లేదా.? గత మూడు నెలలుగా ప్రసారం అవుతున్న ఉన్నాయా లేదా.? సీడీ ఫైల్ ఉందా లేదా.? వాస్తవ కథనాలు ప్రచురించారో లేదో..?? అనేక సందేహాలు అనుమానాలు నివృత్తి చేసుకోవాల్సిన బాధ్యత ఎంతైనా ఉంది..?

## నియోజకవర్గం మార్పు తప్పదా

**రాజమండ్రి :** జనసేనకు చెందిన మంత్రి కందుల దుర్గేష్ ఈసారి నియోజకవర్గాన్ని మార్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. ప్రస్తుతం ఆయన నిడదవోలు నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహిస్తున్నారు. కానీ కందుల దుర్గేష్ సొంత ప్రదేశం రాజమండ్రి కావడంతో వచ్చే ఎన్నికల్లో కందుల దుర్గేష్ రాజమండ్రి రూరల్ నియోజకవర్గం నుంచి పోటీ చేయడానికి సిద్ధమవుతున్నారని పెద్దయెత్తున ప్రచారం జరుగుతుంది. రాజమండ్రి రూరల్ నియోజకవర్గంలో ప్రస్తుతం టీడీపీ నుంచి సీనియర్ నేత గోరంట్ల బుచ్చయ్య చౌదరి ఉన్నారు. ఆయన వచ్చే ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం లేదు. గత ఎన్నికల సమయంలోనే ఇదే తనకు చివరి ఎన్నిక అని కూడా గోరంట్ల బుచ్చయ్య చౌదరి ప్రకటించార.దీంతో వచ్చే ఎన్నికల్లో రాజమండ్రి రూరల్ నియోజకవర్గాన్ని జనసేనకు కేటాయించి, నిడదవోలు నియోజకవర్గాన్ని టీడీపీకి కేటాయించే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. కందుల దుర్గేష్ పర్యాటక, సినిమా టోగ్రఫీ మంత్రిగా ఉన్న ప్పటికీ ఆయన ఎక్కువ సమయం రాజమండ్రి లోనే గడుపుతున్నారు.

# రైతన్నా.. మీ కోసం...

త్రిపురాంతకం మండల, రిపోర్టర్ గుత్తా మూర్తెయ్య (శుభోదయం న్యూస్):




అగ్రికల్చర్ ఆఫీసర్ సంగ మహేశ్వర్ రెడ్డి పిలుపు మన రాష్ట్రవ్యాప్తంగా ఒక మహత్తరమైన కార్యక్రమం ప్రారంభం అయ్యింది ం "రైతన్న మీకోసం" అనే ప్రజాహిత కార్యక్రమం. ఈ కార్యక్రమం ద్వారా వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులు, గ్రామ రెవెన్యూ అధికారులు, ఇంజినీరింగ్ మరియు ఎనర్జీ అసిస్టెంట్లు ప్రతి గ్రామంలోని ప్రతి రైతు కుటుంబాన్ని వ్యక్తిగతంగా సందర్శించి, వారి సమస్యలు తెలుసుకుని, ప్రభుత్వం చేపట్టబోయే అభివృద్ధి కార్యక్రమాలను నేరుగా వివరించనున్నారు.ప్రభుత్వం వచ్చే ఐదేళ్లలో రైతు సంక్షేమం కోసం అమలు చేయబోతున్న ఐదు కీలక కార్యక్రమాలు ఇవి నీటి భద్రత సాగునీటిని భద్రంగా, సమర్థవంతంగా ప్రతి ఎకరానికి అందించేందుకు సమగ్ర చర్యలు. డిమాండ్ ఆధారిత పంటలు మార్కెట్ అవసరాలను విశ్లేషించి, రైతులకు లాభదాయకమైన పంటలను సూచించే వ్యవస్థ.అగ్రిటెక్ వ్యవసాయంలో ఆధునిక సాంకేతికత ప్రవేశపెట్టి, అధిక దిగుబడులు సాధించేందుకు మార్గదర్శకత్వం. ఫుడ్ ప్రాసెసింగ్ పంటలకు విలువ జోడించి రైతుల ఆదాయాన్ని అనేక రెట్లు పెంచే అవకాశాల విస్తరణ. ప్రభుత్వ మద్దతు రైతులు ఉపయోగించుకోగల పథకాలు, సబ్సిడీలు, ఆర్థిక సహాయాలపై పూర్తి సమాచారం. ఈ మహా కార్యక్రమం యొక్క ఏకైక లక్ష్యం రైతన్నను రాజును చేయడం. మన ఆహార భద్రతకు శ్రమించే ప్రతి రైతు కుటుంబం అభివృద్ధి చెందాలని, గౌరవం పొందాలని, ఆర్థికంగా బలపడాలని ప్రభుత్వం సంకల్పం చేసింది. మన రైతు చేత బలపడితే రాష్ట్రం బలపడుతుంది. మన రైతు ముందుకు నడిస్తేరాష్ట్రం ముందుకు నడుస్తుంది. ఈ కార్యక్రమంలో మండలంలో ఉన్న అధికారులు తో పాటు వెటర్నరీ డాక్టర్ ఉదయలక్ష్మి, వీఆర్వోలు సచివాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# హాస్టల్లో ఆకస్మిక తనిఖీ చేసిన ఎస్టి కమిషన్ మెంబర్

- కాకి లక్ష్మి

పోలవరం ప్రతినిధి(శుభోదయం న్యూస్):





జంగారెడ్డిగూడెం ప్రాంతంలోని హాస్టల్లో ఎస్టీ కమిషన్ సభ్యురాలు కాకి లక్ష్మి ఆకస్మిక తనిఖీ చేపట్టారు. హాస్టల్లో ఉండే విద్యార్థులతో మాట్లాడి వారి ఆహారం, నీరు, వసతి, చదువు పరికరాలు తదితర అంశాలపై వివరాలు తెలుసుకున్నారు. విద్యార్థుల సమస్యలను శ్రద్ధగా విని, అవసరమైన సదుపాయాల కోసం సంబంధిత అధికారులతో చర్చించనున్నట్లు తెలిపారు. పాఠశాల వాతావరణం, హాస్టల్ నిర్వహణ, పరిశుభ్రత తదితర అంశాలను కూడా ఆమె ప్రత్యేకంగా పరిశీలించారు. హాస్టల్ వార్డెన్లు మరియు సిబ్బందితో మాట్లాడిన కాకి లక్ష్మి, ఏవైనా సమస్యలు లేదా అవసరాలు ఉంటే తక్షణమే కమిషన్ దృష్టికి తీసుకురావాలని సూచించారు. హాస్టల్లో ఉన్న పిల్లల భద్రత, విద్య, ఆరోగ్యం ముఖ్యం కావడంతో ప్రతి సమస్యను వేగంగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. విద్యార్థుల సంక్షేమం కోసం ఇలాంటి తనిఖీలు కొనసాగుతాయని పేర్కొన్నారు.

# టీడీపీలో కష్టపడితే సామాన్యుడిని కూడాఅధిష్టానం గుర్తిస్తుంది

ఏలూరు జిల్లా, ప్రతినిధి- ప్రసాద్ (శుభోదయం న్యూస్):




ఊపిరున్నంత వరకు కార్యకర్తలు, పార్టీ కోసమే కష్టపడతా ఎమ్మెల్యే రోషన్, ఎంపీ పుట్టా, గన్ని సహకారంతోనే ఈ పదవి -కోట మండల టీడీపీ అధ్యక్షులు కిలారు ఏలూరు జిల్లా కామవరపుకోట మండలంలో పార్టీ కార్యకర్తల కష్టంతోనే తనకు వరుసగా రెండోసారి మండల టీడీపీ పదవి దక్కిందని వారికే నా జీవితం అంకితం అని మండల టీడీపీ అధ్యక్షులు కిలారు సత్యనారాయణ అన్నారు. వరుసగా రెండోసారి మండల టీడీపీ అధ్యక్షులుగా ఎంపికైన కిలారుకు మండలంలోని పలు గ్రామాల కార్యకర్తలు, పార్టీ అభిమానులు, పార్టీ ప్రజాప్రతినిధులు ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. మంగళవారం ఉదయం నుంచే మారుతినగర్‌లోని కిలారు ఇంటి దగ్గర సందడి వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా కిలారు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీలో కష్టపడితే సామాన్యులకు సైత పదవులు వస్తాయని.. అధిష్టానం తప్పక వారిని గుర్తిస్తుందని చెప్పేందుకు తానే నిదర్శనం అన్నారు. చింతలపూడి ఎమ్మెల్యే సొంగా రోషన్‌కుమార్, ఏలూరు ఎంపీ పుట్టా మహేష్‌యాదవ్, ఏలూరు జిల్లా టీడీపీ అధ్యక్షులు గన్ని వీరాంజనేయులు, మాజీ ఎమ్మెల్యే ఘంటా మురళీ సహకారం మరువలేనిదని.వారి సూచనలు, సలహాలతోనే మండలంలో పార్టీని నడిపిస్తానని స్పష్టం చేశారు. పార్టీ ప్రతిపక్షంలో ఉన్న ఐదేళ్లలో పార్టీ కార్యకర్తలు, నాయకులు పడిన కష్టం అంతా ఇంతా కాదని.. ఇప్పుడు పార్టీ అధికారంలో ఉన్న వేళ కార్యకర్తలను కాపాడుకోవడంతో పాటు వారికి న్యాయం చేయాల్సిన బాధ్యత తనపై ఉందన్నారు. 2019లో పార్టీకి మండలంలో 7 వేలు మైనస్ వచ్చిందని.. ఐదేళ్ల పాటు అందరం సమష్టిగా కష్టపడడంతోనే గత ఎన్నికల్లో 4 వేల మెజార్టీ వచ్చిందన్నారు. ఇందులో ప్రతి ఒక్కరి పాత్ర ఉందన్నారు. ఎమ్మెల్యే రోషన్ ఆధ్వర్యంలో కేడర్, నాయకులను కలుపుకుని వెళ్లడంతో పాటు వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ గెలుపు కోసం అందరం కలిసి పనిచేసి విజయం సాధిస్తామని తెలిపారు. పార్టీ భవిష్యత్తు కోసం అందరం పార్టీలో గ్రూపులు లేవు అని చాటి చెప్పేలా ఉండాలన్నారు. అలాగే పెండింగ్‌లో ఉన్న 5 గ్రామ కమిటీల ఎంపిక ప్రక్రియ కూడా ఎమ్మెల్యే సహకారంతో త్వరలోనే పూర్తి చేస్తామని కిలారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ ఛైర్మన్లు ఘంటా మాధవరావు, తూతా బాలాజీ, సర్పంచ్‌లు గూడపాటి కేశవరావు, గోరింక దాసు, వేముల నాగేశ్వరరావు, కంఠమనేని అంజిమూర్తి, బేతిన వెంకట్రావు, కంఠమనేని సత్యనారాయణ, నెక్కలపూడి మల్లిఖార్జునరావు, బొప్పన వీరశేఖర్‌రావు, మెరుగు సుందరరావు, ఎద్రు శ్రీనివాసరావు, అడపా సత్యనారాయణ, పాలా శ్రీనివాస్, వడ్లపట్ల నరసింహారావు, సంకుల రాటాల రాజుయాదవ్, తమ్మినేని సత్యనారాయణ, నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షుడు జుజ్జూరి బాబ్జి, మండల ఐ టీడీపీ అధ్యక్షుడు మాన్యం దుర్గారావు, ఘంటా సత్యంబాబు, తూతా లక్ష్మణరావు, ఏఎంసీ డైరెక్టర్ డోలా విజయ్, బొప్పన అంజయ్య, టెలికం అడ్వయిజరీ బోర్డు మెంబర్ పొన్నుబోయిన సురేష్, షేక్ ఇబ్రహీం, ఘంటా గోపీ, జనసేన నాయకులు వలీం, ప్రసాద్, కమలాకర్, బీజేపీ మండల అధ్యక్షులు సూర్యనారాయణ రాజు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ రీజనల్ డైరెక్టర్ గా పదోన్నతి పొందిన కమిషనర్ కు శుభాకాంక్షలు

ఒంగోలు, (శుభోదయం న్యూస్):

ఒంగోలు మామిడిపాలెం సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ వాకర్స్ అసోసియేషన్ ప్రతినిధి బృందం నగర మున్సిపల్ నగరపాలక సంస్థ కమిషనర్ కలిసి మున్సిపల్ రీజనల్ డైరెక్టర్ గా పదోన్నతి పొందిన కమిషనర్ గారిని సత్కరించి శుభాకాంక్షలు తెలపడం జరిగింది. ఒంగోలు మామిడిపాలెం ఎస్ఎస్ ట్యాంక్ వాకర్స్ కమిటీ సభ్యులు ఒంగోలు నగరపాలక సంస్థ కమిషనర్ కోడూరు వెంకటేశ్వరావ్వగారిని కలిసి మామిడిపాలెంలోని రెండవ సమ్మర్ ట్యాంక్ ను వాకర్స్ కు నడకకు అనువుగా ఆధునికరించాలని ఈమధ్య కురిసిన భారీ వర్షాలకు సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ పైనున్న 20 పైగా వీధిలైట్లు వెలగడం లేదని ట్యాంక్ చుట్టూ నాలుగు మూలల షెల్టర్లు నిర్మించాలని రెడ్డి హాస్టల్ వైపు జిమ్ ఏర్పాటు చేయాలని కోరుతూ అర్జీ ఇవ్వడం జరిగింది .కమిషనర్ స్పందించి సమస్యలను పరిష్కరిస్తారని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో మామిడిపాలెం సమ్మర్ స్టోరేస్ ట్యాంక్ వాకర్స్ అసోసియేషన్ ప్రతినిధులు కే వెంక రెడ్డి. ఏ కొండయ్య. వడ్డేంపూడి సుజాత రావు. వి. జగన్మోహన్ రెడ్డి. రామిరెడ్డి. రమేష్. మురళి తదితరులు పాల్గొన్నారు.



## ఏలూరు జిల్లా తోక పల్లి గ్రామంలో తీవ్ర ఉద్రిక్తత

ఏలూరు జిల్లా, ప్రతినిధి -ప్రసాద్(శుభోదయం న్యూస్):



ఏలూరు జిల్లా కొల్లేరు అభయారణ్యం పరిధిలోని ప్రభుత్వ భూముల్లోకి అనధికారిక సాగు కోసం వందలాదిగా చేరుకున్న జనం కొల్లేరులో అనధికార చర్యలు సరికాదంటూ అడ్డుకుంటున్న ఫారెస్ట్ సిబ్బంది ఫారెస్ట్ సిబ్బందిని సైతం తోసుకుంటూ ముందుకు సాగుతున్న గ్రామస్తులు నిడమర్రు మండలం తోకలపల్లి గ్రామంలో తీవ్ర ఉద్రిక్తత డి – ఫాం పట్టాలకు సాగుకు అనుమతి ఇచ్చిన ఫారెస్ట్ అధికారులు – ప్రభుత్వ భూమిలో సైతం సాగు చేస్తామంటూ కొందరు ఆందోళన తెర వెనుక ఉండి కొందరు బడాబాబులు గ్రామస్థులను రెచ్చ గొడుతున్నారంటూ ఆరోపణలు

## తేదేపా మండలం అధ్యక్షులు గా పారేపల్లి రామారావు నియామకం

పోలవరం ప్రతినిధి(శుభోదయం న్యూస్):



కొయ్యలగూడెం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుగా నియమితులైన సీనియర్ నాయకులు, పోలవరం మాజీ ఏఎంసి చైర్మన్ పారేపల్లి రామారావు ను మండల జనసేన అధ్యక్షులు తోట రవి ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి, దుశ్శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపిన కొయ్యలగూడెం జనసేన పార్టీ కుటుంబ సభ్యులు. ఆయన్ను కలిసి శుభాకాంక్షలు తెలిపిన వారిలో మండల జనసేన ఉపాధ్యక్షులు అల్లం సత్తిరాజు,సరిపల్లి సొసైటీ అధ్యక్షులు యంద్రపాటి కృష్ణమూర్తి, వెంకట్ డాక్టర్, పారెపల్లి సందీప్ అంకెం రాంబాబు, నరాల శ్రీను, కాకిపాట్టి ఏసుబాబు, రామానుజపురం బొర్రా సతీష్ తదితరులు పాల్గొన్నారు

## అక్రమంగా తరలిస్తున్న గోవుల వాహనం సీజ్

- ఎస్ఐ క్రాంతి

జీలుగుమిల్లి(శుభోదయం న్యూస్):




జీలుగుమిల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని జాతీయ రహదారి పై పోలీసులు వాహన తనిఖీలను చేశారు. రహదారిలో అనుమానాస్పదంగా ప్రయాణిస్తున్న వాహనాలను ఆపి పత్రాలు పరిశీలించారు. తనిఖీల సందర్భంగా శ్రీకాకుళం జిల్లా నుంచి హైదరాబాద్ దిశగా వెళ్లుతున్న ఒక లారీ అనుమాన స్పదంగా కనిపించగా పోలీసులు ఆపి ధృవీకరణ నిర్వహించారు. వాహనం లోపల గోవులను అక్రమంగా తరలిస్తున్నట్లు తెలుసుకున్న పోలీసులు వెంటనే లారీని స్వాధీనం చేసుకుని డ్రైవర్‌ను అదుపులోకి తీసుకున్నారు. తనిఖీల అనంతరం జీలుగుమిల్లి ఎస్ఐ వి.క్రాంతి కుమార్ మాట్లాడుతూ గోవుల అక్రమ రవాణాపై ప్రత్యేక పర్యవేక్షణ కొనసాగుతుందన్నారు. అనుమతి లేకుండా జంతువులను రవాణా చేయడం చట్టవిరుద్ధమని, ఇటువంటి చర్యలు చేపట్టే వారిపై కఠినంగా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. జంతు రవాణా నిబంధనలను ఉల్లంఘించడం పట్ల కేసు నమోదు చేసి విచారణ చేపట్టారని ఎస్ ఐ తెలిపారు. ప్రాంతంలో శాంతి భద్రతలను కాపాడడమే లక్ష్యంగా భవిష్యత్తులో కూడా ఇలాంటి తనిఖీలు మరింత వేగవంతం చేయాలని ఎస్ ఐ క్రాంతి కుమార్ స్పష్టం చేశారు.

## ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్, ఆధ్వర్యంలో...... సూర్య కాలేజీలో జాబ్ మేళా

జంగారెడ్డిగూడెం, మండల రిపోర్టర్ - నూజివీడు కిషోర్ బాబు (శుభోదయం న్యూస్):



జంగారెడ్డిగూడెం సూర్య కాలేజీ లో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, చింతలపూడి శాసనసభ్యులు సొంగ రోషన్ కుమార్, ఆధ్వర్యంలో సూర్య డిగ్రీ కాలేజీ జంగారెడ్డిగూడెం నందు 26-11-2025 న జాబ్ మేళ నిర్వహిస్తున్నట్లు జంగారెడ్డిగూడెం పట్టణ టీ డి పి అధ్యక్షులు కొండ్రెడ్డి కిషోర్ తెలియజేశారు.ఈ జాబ్ ఫెయిర్ నందు 17 కి పైగా కంపెనీ ల ప్రతినిధులు పాల్గొంటరని అలాగే సుమారు 1140 లకు పైగా మంది నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ అవకాశలు కల్పించడం జరుగుతుందని. ఈజాబ్ మేళా కు పదవ తరగతి, ఇంటర్, ఐ.టి.ఐ, డిగ్రీ, పి.జి వంటి విద్యార్హతలు ఉండి 18-35 సం వయసు గల వారు అర్హులని తెలియజేశారు.ఇతర వివరాలకు 9652503799, 9666322032 ను (కమాండ్ కంట్రోల్ నెంబర్స్ 9988853335, 8712655686, 8790118349, 8790117279) ఈ జాబ్ మేళాకు హాజరు అయ్యే అభ్యర్థులు తమ బయడేటా మరియు సర్టిఫికెట్స్ జీరాక్స్ లతో హాజరు కావాలని తెలియజేసారు.

# చిల్లర గొల్లపాలెంలో కన్నె స్వామి ఆధ్వర్యంలో అయ్యప్ప పడిపూజ





**బాపట్ల జిల్లా(శుభోదయం న్యూస్):**

బోయిన శ్రీనివాసరావు ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి పడిపూజ ఆర్కెస్ట్రాతో భారీగా భజన కార్యక్రమం స్వాములకు చద్ది కార్యక్రమం చేశారు ఈ సందర్భంగా మురళీ గురుస్వామి మాట్లాడుతూ, బాపట్ల చిల్లర గొల్లపాలెంలో ఎంతో అద్భుతంగా భజన కార్యక్రమం చేయడం సంతోషదాయకం అన్నారు, ఈ కార్యక్రమానికి స్వాములు సివిల్ స్వాములకి భారీగా చద్ది కార్యక్రమం చేయడం సంతోషదాయకం అన్నారు, అదేవిధంగా అయ్యప్ప దీవెనలు అందరికీ ఉండాలని కోరారు, భజన కార్యక్రమం ఎంతో అద్భుతంగా చేసిన బోయిన శ్రీను కన్నె స్వామికి అభినందనలు తెలిపారు, ఈ కార్యక్రమంలో గురు స్వాములు, శివ స్వాములు, దుర్గ భవాని మాతలు, ఏడుకొండల స్వాములు, సాయి స్వాములు, అనేకమంది భక్తులు పాల్గొని అయ్యప్ప స్వామి కృపకు పాత్రులయ్యారు స్వామియే శరణమయ్యప్ప,

## ప్రజా సమస్యలు పరిష్కరించాలంటూ ఎమ్మెల్యేకు సిపిఎం వినతి

**పోలవరం ప్రతినిధి, (శుభోదయం న్యూస్):**



ప్రజా సమస్యలు పరిష్కరించాలంటూ సిపిఎం బృందం జానవాణి ప్రజా పిర్యాదుల పరిష్కార వేదికలో వినతిపత్రం అందజేశారు. మంగళవారం పోలవరం పంచాయతీ -1 కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన జనవాణి కార్యక్రమంలో పాల్గొన్న పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు కు భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) సిపిఎం పోలవరం మండల కమిటీ బృందం వినతిపత్రాన్ని అందజేశారు. ఈ మేరకు సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కారం భాస్కర్, జిల్లా కమిటీ సభ్యులు జి వెంకట్రావు, తామ ముత్యాలమ్మ మండల కమిటీ సభ్యులు తామ బాలరాజు, మడివి చలపతిరావు,, సముద్రాల సాయి కృష్ణ, తామ బాలకృష్ణ, రాజు లు ఎమ్మెల్యే చిర్రి బాలరాజు కు సమస్యలను వివరించారు. పోలవరం మండల పరిధిలో గ్రామస్తులు ఎదుర్కొంటున్న రేపల్లేవాడ గ్రామం నుండి వింజరం మీదుగా పోలవరం వరకు రోడ్డు నిర్మాణం చేపట్టాలని తెలిపారు. మండలం లోని కొమ్ముగూడెం, వింజరం, వెంకటరెడ్డిగూడెం, కోయ నాగంపాలెం గ్రామాలకు స్మశానవాటికకు స్థలాలు లేక చనిపోయిన వారి అంతక్రియలకు ఇబ్బంది పడుతున్నారని వాపోయారు. వెంకటరెడ్డిగూడెం గ్రామంలో ఏప్రిల్ నెలలో వచ్చిన తుఫాన్ కారణంగా అంగన్వాడీ సెంటర్ పై కప్పు రేకులు ఎగిరి పోయాయాని సెంటర్ ప్రస్తుతం అద్దె ఇంట్లో నిర్వహిస్తున్నారని తక్షణమే సెంటర్ పై కప్పు నిర్మాణం చేపట్టాలని కోరారు. కొమ్ముగూడెం, వింజరం రోడ్డు ప్రక్కన ఉన్న గోదావరి మంచినీటి ట్యాంక్ పెద్దది నిర్మించి మంచి నీరు సరఫరా చేయాలన్నారు. ఇటికల కోట, వింజరం, బోడిగూడెం గ్రామాలలో కరెంట్ స్తంబాలు వీధి దీపాలు ఏర్పాటు చేయాలని ఇతర గ్రామాలలో డ్రైనేజీ, సీసీ రోడ్ల సమస్యను పరిష్కరించా లని ఎమ్మెల్యే ను కోరారు. వింజరం, చేగొండపల్లి గ్రామంలో రేషన్ డిపో బిల్డింగ్ శిదిలావస్థలో ఉందని రేషన్ తీసుకునేందుకు ఇబ్బంది పడుతున్నారని పక్కా భవనం నిర్మాణం చేపట్టాలన్నారు. వింజరం బస్టాండ్ నుండి వెంకటరెడ్డి గూడెం గ్రామం వరకు రోడ్డు నిర్మాణం ప్రధాన రహదారి కి గ్రామాలకు వెళ్లే లింక్ రోడ్డు నిర్మాణం చేపట్టాలని వారు ఎమ్మెల్యే బాలరాజు కు సమస్యలు తెలియజేశారు. ఈ సమస్యలపై ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మాట్లాడుతూ సమస్యలు త్వరితగతిన పరిష్కారం కోసం ప్రభుత్వం పనిచేస్తుందని ఆయన తెలిపారు.

# గొళ్ళవిడిపిలో రైతన్నా మీకోసం లో పాల్గొన్నా ఎరిక్షన్ బాబు

**ఎర్రగొండపాలెం మండల, రిపోర్టర్ నారాయణ (శుభోదయం న్యూస్):**

రానున్న ఐదు సంవత్సరాలలో రైతులను రాజులను చేసేందుకు ఐదు విధానాలతో కార్యాచరణాకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో “రైతన్న మీకోసం” అనే కార్యక్రమం నేటి నుండి శ్రీకారం చుట్టినట్లు యర్రగొండపాలెం నియోజక వర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు అన్నారు.. యర్రగొండపాలెం మండలం గొళ్ళవిడిపిలో రైతన్న మీకోసం కార్యక్రమం జరిగింది , రైతన్నా మీకోసం లో భాగంగా సచివాలయ ఉద్యోగులు వ్యవసాయ శాఖ ఉద్యోగులు రైతు ఇళ్ళు తిరుగుతు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాసిన లేఖను రైతులకు అందించారు. మండలంలోని అన్ని పంచాయతీలలో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వ్యవసాయ శాఖ అధికారి శ్రీమతి నీరజ తెలిపారు. అనంతరం జరిగిన



సభలో ఎరిక్షన్ బాబు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రకటించిన ఐదు రకాల విధి విధానాలను రైతులకు వివరించారు. ఈ కార్యాక్రమంలో ఏయంసీ చైర్మన్ చేకూరి సుబ్బారావు మండల పార్టీ అధ్యక్షులు చిట్యాల వెంగల్ రెడ్డి కాపునాయ కులు తోటామహేశ్ నాయుడు పయ్యావుల ప్రసాదు మాగు లూరి వెంకటేశ్వర్లులతో పాటు వ్యవసాయశాఖ అధికారులు ఉన్నారు

# 30 న జరిగే హిందూ సమ్మేళన సభను జయప్రదం చేయండి

**హిందూ సమ్మేళన నిర్వహణ సమితి అధ్యక్షులు అయ్యపు వెంకట సురేష్ బాబు**

**బద్వేల్ నియోజకవర్గం, రిపోర్టర్ శివారెడ్డి (శుభోదయం న్యూస్):**

కడప జిల్లా బ్రహ్మంగారి మఠంలో ఈ నెల 30/11/2025 ఆదివారం స్థానిక పోలిష్ స్టేషన్ దగ్గర ఉన్న ప్రాంగణంలో జరిగే హిందూ సమ్మేళన సభలో హిందూ బంధువులు అందరూ పాల్గొని జయప్రదం చేయాలని హిందూ సమ్మేళన నిర్వహణ సమితి అద్యక్షులు అయ్యపు వెంకట సురేష్ బాబు తెలిపారు. ఈ సందర్భముగా ఆయన మాట్లాడుతూ హిందువులను ఏకతాటిపై నడుపుతూ రాష్ట్రం లో హిందువులకు జరుగుతున్న అన్యాయాలను ప్రజలకు తెలియచేయాలని, అలాగే హిందువులందరూ ఐకమత్యంగా ఉండాలని హిందూ సమ్మేళన సభ ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ నెల 30 వ తేదీ ఆదివారం జరిగే ఈ మహా సభ ఆ రోజు సాయంత్రం నాలుగు గంటల నుండి ఆరు గంటల వరకు జరిగినట్లు ఆయన తెలిపారు. సమా వేశం ముందు హిందూ సమ్మేళన సభకు వచ్చిన వారితో బ్రహ్మంగారి మఠం ఐదు రోడ్ల సెంటర్ నుండి కోలాటం మరియు భజనలతో ప్రాంగణం చేరుకుంటున్నట్టు తెలిపారు. సభలో మొదటగా సాంస్కృతిక కార్యక్రమాలు అనంతరం వక్తల ప్రసంగాలు ఉంటాయని ఆయన తెలిపారు. సమ్మేళనంలో పాల్గొంటున్న పీఠాధిపతులు బ్రహ్మంగారి మఠంలో జరిగే హిందూ సమ్మేళన సభలో జగన్మాత శ్రీ ఈశ్వరి దేవి మఠం పీఠాధిపతులు శ్రీ వీర శివకుమార్ స్వామి మరియు శ్రీ అచలానంద ఆశ్రమ పీఠాధిపతులు శ్రీ



విరజానంద స్వామి, జగద్గురు శ్రీ మద్విరాట్ పోతులూరు వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి పూర్వపు మఠాధిపతులు కుమారులు శ్రీ వెంకటాద్రి స్వామి పాల్గొంటారని ఆయన తెలిపారు. కావున బ్రహ్మంగారి మఠం మండలం లోని ప్రజ లు అందరూ పాల్గొని సభను జయప్రదం ఆయన కోరారు...

# ఘనంగా నిర్వహించిన 78 వ ఎన్సిసి దినోత్సవ వేడుకలు

**ఏలూరు జిల్లా ప్రతినిధి -ప్రసాద్ (శుభోదయం న్యూస్ ):**

ఏలూరు జిల్లా స్థానిక చింతలపూడి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్సిసి దినోత్సవ వేడుకను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకను కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి శ్రీనివాసరావు కి గౌరవ వందనం ఇవ్వడం ద్వారా ప్రారంభించి, అధ్యాపకులు కళాశాల విద్యార్థుల ముందు ఎన్సిసి డ్రిల్ ను ప్రదర్శించిన తీరు అంబరాన్ని తాకిన రీతిలో జరగడం విశేషం. ఎన్సిసి విద్యార్థులు స్థానిక ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి యందు ఉన్న పేషెంట్లకు ఫలాలను మరియు రొట్టెలను అందజేశారు. అనంతరం ఆసుపత్రి వైద్యాధికారిణి డాక్టర్ సుమని మరియు డాక్టర్ జబీఉల్ల గార్లు ఎన్సిసి క్యాడెట్లకు హెల్త్ అండ్ హైజిన్ పట్ల అవగాహన కల్పించారు. చివరగా కళాశాల ప్రిన్సిపాల్ ఎన్సిసి క్యాడెట్లను ఉద్దేశించి మాట్లాడుతూ ఎన్సిసి ద్వారా దే



హదారుఢ్యం,సృజనాత్మకత పెంపొందించుకోవచ్చని, కష్టపడి పి మరియు సి సర్టిఫికెట్ పరీక్షల్లో ఉత్తీర్ణులు కావాలని సూచించారు. కార్యక్రమంలో సుమారు 45 మంది ఎన్సీసీ క్యాడెట్లు, కళాశాల అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## రైతన్న మీకోసం కార్యక్రమం

**దోర్నాల మండల, రిపోర్టర్ పుచ్చకాయల ఆవులయ్య(శుభోదయం న్యూస్):**




ప్రకాశం జిల్లా దోర్నాల మండలం తిమ్మాపురం గ్రామంలో రైతన్న మీ కోసం కార్యక్రమంలో పాల్గొన్న మండల జనరల్ కార్యదర్శి నీలూరి గోవిందు వీఆర్వోలు అన్ని రంగాల సచివాలయ సిబ్బంది మరియు రైతన్నలు పాల్గొన్నారు

## ఓవర్ లోడుతో వాహనాలను నడపరాదు

**కర్నూలు, జిల్లా స్టాఫ్ రిపోర్టర్ - పి నాగరత్నం (శుభోదయం న్యూస్):**




సి బెళగల్ మండలం కేంద్రంలో సి.బెళగల్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ వి వేణుగోపాల రాజు వాహనాలను తనిఖీ చేశారు, అనంతరం ఆయన రోడ్డు ప్రమాదాల గురించి ప్రయాణికుల భద్రత గురించి ప్రజలకు అవగాహన కలిగించారు, ఓవర్ లోడుతో వెళుతున్న ప్యాసింజర్ ఆటోలను తనిఖీ చేసి ఓవర్ లోడుతో ప్రయాణాలు చేయరాదని వాహనదారులను హెచ్చరించారు, అదేవిధంగా వాహనదారులతోపాటు అక్కడ ఉన్న ప్రజలతో రోడ్డు భద్రత నియమాల గురించి వివరిస్తూ హెల్మెట్ ధరించి ప్రయాణించాలి ,హెల్మెట్ లేకుండా ప్రయాణం చేస్తే ప్రమాదానికి గురైనప్పుడు ప్రాణాలు కోల్పోవాల్సి వస్తుందన్నారు, అదేవిధం గా మైనర్లకు వాహనాలు ఇవ్వరాదని వారితో డ్రైవింగ్ చేయించా రాదని మరియు మందు తాగి వాహనాలను నడపరాదని మందు తాగి వాహనాలు నడిపితే ప్రయాణించేటప్పుడు కిందపడి ప్రమాదానికి గురి అవుతారని తెలియజేస్తూ వాహనదారులను హెచ్చరిస్తూ రోడ్డు భద్రత నియమాలు పాటించని వారిపై జరిమానా వేస్తామని తెలియజేశారు.

## “రైతన్న మీకోసం” కార్యక్రమాన్ని రైతులు వినియోగించాలి

**- ఉద్యాన అధికారి, బద్వేల్**

**సిద్ధవటం, మండల విలేకరి - జాకీర్ హుస్సేన్ (శుభోదయం న్యూస్ ):**




ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన “రైతన్న మీకోసం”కార్యక్రమాన్ని ప్రతి రైతు సేవ కేంద్ర పరిధిలో వారం రోజులు నిర్వహించనున్నారు.ఈ కార్యక్రమం లో 25.11.25 నాడు ఉద్యాన అధికారి జయభారత్ రెడ్డి గారు నేకనాపురం గ్రామం లో పాల్గొన్నారు.ఈ కార్యక్రమం లో భాగంగా ఉద్యాన రైతులకు ఉద్యాన శాఖ అమలు చేస్తున్న పథకాల పైన మరియు సూక్ష్మ నీటి సాగు పథకం పైన అవగాహన కలిగించారు.డ్రిప్ మరియు స్ప్రింక్లర్ల రాయితీ పైన అందిస్తున్నట్టు,పండ్ల మొక్కలు నాటుకోదలచిన రైతులకు ఉద్యాన శాఖ తరపున మరియు ఉపాధి హామీ పథకం తరపున రాయితీ అందిస్తున్నారు. ఫుడ్ ప్రాసెసింగ్ లో భాగంగా విలువ జోడించే వస్తువుల ప్రాసెసింగ్ కొరకు 35% రాయితీ అందచేస్తున్నారని తెలియచేయచేసారు.రైతు సోదరులు ఈ పథకాల్ని వినియోగించు కోవాలని మరియు ఈ కార్యక్రమంలో దరకాస్తు చేసుకోవచ్చని తెలియచేసారు.

## స్కూల్‌లో ఆధార్ సెంటర్ ఏర్పాటు

**సిద్ధవటం, మండల విలేకరి - జాకీర్ హుస్సేన్ (శుభోదయం న్యూస్ ):**



ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి ఆదేశాల మేరకు, నారా లోకేష్ గారి ప్రత్యేక చొరవతో, రాజంపేట ఇంచార్జి శ్రీ జగన్ మోహన్ రాజు గారి ఆధ్వర్యంలో పాఠశాలల్లో ఆధార్ సెంటర్ల కార్యక్రమం నిర్వహిస్తున్నారు. పిల్లలు తల్లికి వందనం, స్కాలర్‌షిప్‌ల వంటి పథకాల్లో ఆధార్‌కు సంబంధించిన సాంకేతిక ఇబ్బందులు ఎదురైనప్పుడు, బయట ఉన్న ఆధార్ సెంటర్లకు వెళ్లాల్సిన అవసరం లేకుండా, స్కూల్‌లోనే సులభంగా ఆధార్ అప్‌డేట్‌తో పాటు ఇతర ఆధార్ సేవలను పొందే అవకాశాన్ని కల్పించడమే ఈ చర్య ప్రధాన ఉద్దేశ్యం. ఈ కార్యక్రమం భాగంగా ఈ రోజు టక్కోలు గ్రామంలోని పాఠశాలలో ఆధార్ సెంటర్‌ను నిర్వహించారు. కార్యక్రమంలో పార్లమెంట్ కార్యదర్శి నాగ ముని రెడ్డి, పంచాయతీ కార్యదర్శి నాగలింగేశ్వర్ రెడ్డి, డిజిటల్ అసిస్టెంట్ రవీంద్ర, పాఠశాల హెడ్‌మాస్టర్ గారు, డ్రిల్ టీచర్ తదితరులు పాల్గొన్నారు. ఈ చర్యతో గ్రామంలోని విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులకు ఆధార్ సంబంధిత సేవలు మరింత సులభంగా, అందుబాటులో లభించనున్నాయి.

# రైతు సంక్షేమం కోసం రైతన్న మీకోసం కార్యక్రమం మండల వ్యవసాయ అధికారి

కర్నూలు, జిల్లా స్టాఫ్ రిపోర్టర్ - పి నాగరత్నం (శుభోదయం న్యూస్):



సి బెళగల్ లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్నటువంటి కార్యక్ర మంలో రైతన్నా మీకోసం అనే కార్యక్రమాన్ని అన్నదాతలకు ప్రతి ఇంటింటికి చేరాలని ఉద్దేశంతో వ్యవసాయ రంగంలో రైతులకు అందిస్తున్నటువంటి సంక్షేమ పథకాలను రైతులకు, ప్రజలకు చేరవేయాలని సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం రానున్న ఐదు సంవత్సరాలలో రైతును రాజుని చేసేందుకు కొన్ని విప్లవాత్మక కార్యాచరణ విధానాలను రైతులకు అందజేయాలని ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని 24వ తేదీ నుంచి 29వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న సి.బెళగల్ మండల వ్యవసాయ అధికారి జి మల్లేష్ కుమార్ మాట్లాడుతూ మండలంలోని అన్ని రైతు సేవ కేంద్రాలలో ఈరోజు నుంచి రైతన్నా మీ కోసం ప్రారంభమవుతున్నట్లు తెలియజేశారు. కావున ప్రతి రైతు తప్పనిసరిగా ఈ సర్వేలో పాల్గొని రైతుకు సంబంధించినటు వంటి అన్ని పథకాలను సద్వినియోగపరచుకోవాలని తెలియజేశారు. ముఖ్యంగా రాష్ట్రంలో ప్రతి ఎకరాకు త్రాగు నీరు, సాగునీరు అందించే దిశగా అడుగులు వేస్తూ, నీటి భద్రత విషయంలో ప్రతి రైతు సూక్ష్మ రూపంలో, స్ప్రింక్లర్లు, డ్రిప్పుల ద్వారా పంటలు పండిస్తూ తక్కువ ఖర్చుతో అధిక ఆదాయాన్ని పెంపొందించే దిశగా సాగాలని తెలుపుతూ, అదేవిధంగా అన్నదాతలు సాగు చేసే పద్ధతులలో ఎక్కువగా డిమాండ్ పై ఆధారపడే పంటలను పండించినట్లయితే రైతు ముందుకు వెళ్తారని తెలియజేశారు. అదేవిధంగా ప్రస్తుతంలో రైతు సాగు చేస్తున్న విధానానికి సాంకేతికత తోడైనప్పుడు నిర్ణీత సమయంలో ఎక్కువ టెక్నాలజీని ఉపయోగించి, నీటి వినియోగ సామర్థ్యాన్ని పెంచి, రైతులు ఉత్పాదకత పెంచడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలుపుతూ, అదేవిధంగా ప్రభుత్వము వ్యవసాయ రైతులకు వ్యక్తిగత పనిముట్ల యంత్రాల సరఫరా చేస్తుంది.అదేవిధంగా కిసాన్ డ్రోన్ సేవలు కూడా అందిస్తుంది. రైతుల పంటలకు విలువ పెరగాలంటే ఫుడ్ ప్రాసెసింగ్ జరగాలని దీని కోసం ప్రభుత్వం రైతులకు తెలియజేస్తూ,ఈ విధంగా ప్రభుత్వం నుంచి మద్దతు ధర పత్తి కొనుగోలు కేంద్రాలను మరియు రైతులకు పెట్టుబడి సహాయం కింద అన్నదాత సుఖీభవ నిధులను రెండు విడుతలుగా అందించిందని, ప్రకృతి వైపరీత్యాల వల్ల నష్టపోయిన రైతులకు ప్రభుత్వం నష్టపరిహారాన్ని అందిస్తుంది అని తెలియజేస్తూ, ప్రభుత్వం సంక్షోభం నుంచి సంక్షేమ దిశగా సూపర్ సిక్స్ హామీల్లో రైతులకు ప్రతి హామీని అమల్లోకి తీర్చేందుకు కృషి చేస్తుందని తెలియజేశారు. రైతులకు అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ వంటి పథకాలు సంక్షేమ పథకాలు కార్యక్రమాలు అమలు చేస్తుందని రైతులకు తెలియజేశారు. కావున రైతు సోదరులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సి.బెళగల్ మండలం కన్వీనర్ చంద్రశేఖర్ మరియు సొసైటీ చైర్మన్ డాక్టర్ చిన్న తిమ్మప్ప టిడిపి నాయకులు పాల్గొని ప్రతి ఇంటికి ఈ యొక్క రైతన్న మీకోసం అనే కార్యక్రమాన్ని వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అన్ని రైతు సేవ కేంద్ర ఇన్చార్జిలు పాల్గొన్నారు.

# గూడూరు మీనోత్సవం కార్యక్రమంలో కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి

కర్నూలు, జిల్లా స్టాఫ్ రిపోర్టర్ - పి నాగరత్నం (శుభోదయం న్యూస్):




గూడూరు మండలంలోని తిమ్మాపురం చెరువులో 15 లక్షల చేపలను నీటిలో వదిలారు. అనంతరం సి.బెలగల్ వారికి నిర్వహణ ఖర్చులకి పి ఎం ఎం ఎస్ వై పథకం కింద 2.54.000 రూ. ల చెక్కులను అందజేశారు. చేపల సాగు, మార్కెటింగ్, నిల్వ, రవాణా సదుపాయాల అభివృద్ధికి ఎఫ్ ఎఫ్ పి ఓ లు కీలకంగా మారనున్నాయంటూ అధికారులు కార్యక్రమంలో వివరించారు. చేపల పెంపకంలో ఆధునిక పద్ధతులు, ప్రభుత్వ మద్దతు, సహకార సంఘాలకు లభించే ప్రయోజనాలపై విస్తృతంగా అవగాహన కల్పించారు.. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే మాట్లాడుతూ..మత్స్యకారులకు రక్షణ కవచంలా కూటమి ప్రభుత్వ పథకాలు "కూటమి ప్రభుత్వం మత్స్యకారులను ఆదుకుంటుంది. వర్షాధారంగా జీవనం సాగిస్తున్న మత్స్యకార కుటుంబాలకు ప్రభుత్వం తీసుకొస్తున్న పథకాలు ఆర్థికంగా గొప్ప రక్షణనిస్తున్నాయి" అని అభిప్రాయపడ్డారు.మత్స్యకారుల సంక్షేమం కోసం చేపట్టిన ముఖ్య కార్యక్రమాలలో చెరువుల పూడిక తీయడం చేపల విత్తనాలు, ఫీడ్‌ల పంపిణీ,మత్స్య నౌకల రుణ సబ్సిడీలు,పరికరాల ఆధునికీకరణ ఎఫ్ ఎఫ్ పి ఓ లుల ద్వారా నేరుగా మార్కెటింగ్ అవకాశాలు ఇవన్నీ గ్రామీణ మత్స్యకారుల జీవన ప్రమాణాలు మెరుగు పడేందుకు దోహదపడుతున్నాయని అధికారులు వివరించారు. మత్స్యకార సంఘాల ఆకాంక్షలు నెరవేర్చడంలో ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు, గూడూరు ప్రాంత మత్స్యకార సంఘాలు తమ సమస్యలు, అవసరాలు వివరించగా, అధికారులు వాటిని పరిశీలించి త్వరితగతిన పరిష్కారం చూపుతామని హామీ ఇచ్చారు. చేపల సాగు ప్రాంతాల్లో నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంచేందుకు ప్రత్యేక నిధులు కేటాయించేందుకు చర్యలు జరుగుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో లు, మండల అధికారులు, సి.బెలగల్ మండలం గూడూరు మండలం కూటమి నాయకులు, ఆర్ ఖానాపురం గ్రామ సర్పంచ్, సొసైటీ చైర్మన్లు, డైరెక్టర్లు, బేస్తా కార్పొరేషన్ డైరెక్టర్లు,రైతులు, ప్రజలు,మత్స్యకారులు పాల్గొన్నారు.

# ప్రపంచంలోనే అత్యున్నతమైన రాజ్యాంగం మనది

- ఎంపీ పుట్టా మహేష్ కుమార్

ఏలూరు జిల్లా ప్రతినిధి -ప్రసాద్ (శుభోదయం న్యూస్):




భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా ప్రజలకు ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేసిన ఎంపీ.. దేశ చరిత్రలోనే ఈరోజు ఎంతో గొప్ప రోజని, 1949 నవంబర్ 26న రాజ్యాంగ సభచే ఆమోదించబడి 1950 జనవరి 26 నుంచి అమల్లోకి వచ్చిన భారత రాజ్యాంగం ప్రపంచ ప్రజాస్వామ్య చరిత్రలోనే ఒక మైలురాయిగా మారిందనటంలో సందేహం లేదన్నారు. రాజ్యాంగం మనకు ప్రాథమిక హక్కులను ఇస్తుంది, మన బాధ్యతలను వివరిస్తుంది మరియు న్యాయం, సమానత్వం, స్వేచ్ఛ, సోదరభావం యొక్క విలువలను తెలియచేస్తుందన్నారు ఏలూరు ఎంపీ. ఈ సందర్భంగా భారత రాజ్యాంగ ప్రతిని రూపొందించిన రాజ్యాంగ కమిటీకి అధ్యక్షుడిగా వ్యవహరించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ని గుర్తు చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు ఎంపీ పుట్టా మహేష్ కుమార్. ఒక దళిత కుటుంబంలో పుట్టి ఎంతో కష్టపడి చదువుకుని అట్టడుగు స్థాయి నుంచి అత్యున్నత స్థాయికి ఎదిగి ఎన్నో ఉన్నత పదవులను అధిరోహించిన గొప్ప వ్యక్తి అంబేద్కర్. మేధస్సుతోపాటు మానవత్వం కూడా కలిసిన గొప్ప వ్యక్తిత్వం ఉన్న వ్యక్తి అంబేద్కర్ అంటూ ఎంపీ ప్రస్తుతించారు. బడుగు వర్గాల కోసం ముఖ్యంగా దళితుల జీవితాన్ని మార్చేందుకు అంబేద్కర్ తన జీవితాన్ని ధారపోశారని, అంటరానితనానికి వ్యతిరేకంగా దళితుల హక్కుల కోసం తన జీవితాన్ని అంకితం చేశారన్నారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగం వల్లనే నేడు మనందరం సమాన హక్కులు, స్వేచ్ఛ అనుభవిస్తున్నామన్నారు. ఎన్నో గొప్ప చదువులు చదువుకున్నప్పటికీ తన ప్రతిభను తన తెలివితేటలను భారత దేశ అభివృద్ధికి, సమానత్వం కోసం ధారబోసిన వ్యక్తి అంబేద్కర్ అని, అందుకే ఆయన ప్రజల మనసుల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ చెప్పారు. అంబేద్కర్ సహా అనేకమంది పెద్దలు ప్రపంచంలోని అనేక దేశాల రాజ్యాంగాలను లోతుగా అధ్యయనం చేసి మన రాజ్యాంగాన్ని రూపొందించారన్న ఎంపీ, దేశంలోని రాజ్యాంగ వ్యవస్థలు సక్రమంగా పనిచేయడానికి పొరుగు దేశాల్లో మాదిరి మనదేశంలో అంతర్గత తిరుగుబాట్లు, రాజ్యాంగ వ్యవస్థలు పతనం వంటివి జరగకపోవడానికి ప్రధాన కారణం భారత రాజ్యాంగంలోని విశిష్ట లక్షణాలే అన్నారు. ఇటువంటి పవిత్రమైన రోజున రాజ్యాంగ నిర్మాతలకు ఘనంగా నివాళులు అర్పిద్దామని, ఈ రోజు మాత్రమే కాదు, ప్రతిరోజూ మన చర్యలు, చట్టం పట్ల గౌరవం ద్వారా మన రాజ్యాంగాన్ని గౌరవిద్దాం అని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ పిలుపునిచ్చారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే కదిరి

పామూరు, మండల రిపోర్టర్ - బండి రమేష్ (శుభోదయం న్యూస్):



కనిగిరి పట్టణానికి చెందిన గొంట్ల కొండయ్య (గోల్డ్ మర్చంట్ ) కుమారుని వివాహం ఇటీవల జరిగింది .మంగళవారం మాజీ ఎమ్మెల్యే ,విశాఖపట్నం పార్లమెంట్ వైసీపి పరిశీలకులు కదిరి బాబురావు వారి నివాస గృహానికి వెళ్లి నూతన వధూవరులను ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కోవిలంపాడు సర్పంచ్ షేక్ ఖాదర్బీ బుజ్జి ,మాజీ కౌన్సిలర్ షేక్ ఫయాజ్ ,మాజీ ఎంపిటిసి డిష్ జిలాని శివాలయం కమిటీ మాజీ అధ్యక్షులు గొంట్ల మల్లిఖార్జున ,షేక్ ఖాసిం సాహెబ్ ,బొట్టు శ్రీను షేక్ రషీద్ ,రహిమాన్ ,నాగూర్ వలి బంగారం మెరుగు షరీఫ్ ,చిల్లా సాయి ఖాదర్ ఖాన్ ముత్యాల ప్రతాప్ ,మర్తాల రాము నిమ్మల శ్రీనివాసులు తదితరులు ఉన్నారు.

## సినీ దర్శకుడు ఎస్ గీత కృష్ణపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి

చింతలపూడి నియోజకవర్గ దళిత నాయకులు

ఏలూరు జిల్లా ప్రతినిధి - ప్రసాద్ (శుభోదయం న్యూస్):




ఏలూరు జిల్లా చింతలపూడి నియోజకవర్గ దళిత నాయకులు బోడ అనిష్ కుమార్ మాట్లాడుతూ ప్రముఖ సినీ దర్శకుడు ఎస్ గీత కృష్ణ మరియు తెలుగు రాజ్యం యూట్యూబ్ ,ఫేస్బుక్ ఛానల్ మీద చింతలపూడి పోలీస్ స్టేషన్ లో కంప్లైంట్ ఇవ్వడం జరిగిందని, ఈ గీత కృష్ణ అనే వాడికి మాల, మాదిగల గురించి ముఖ్యంగా రిజర్వేషన్ల గురించి మాట్లాడే అవసరం ఏంటని, దళితుల మనోభావాలను కించపరుస్తూ మాట్లాడిన గీతా కృష్ణ మీద వెంటనే ఎస్సీ, ఎస్టీ చట్టం కింద కేసు ఫైల్ చేసి అరెస్ట్ చేయాలని, అతని వ్యాఖ్యలను ఖండిస్తున్నామని చింతలపూడి నియోజకవర్గ దళిత నాయకులు బోడ అనిష్ కుమార్ అన్నారు ప్రముఖ దళిత నాయకులు కర్లపూడి రాజారత్నం, మద్ద ఆనంద్ (పండు),భాను కంచర్ల అబ్రహం మాట్లాడుతూ ఎస్సీలు రిజర్వేషన్ల ద్వారా లాయర్లు ,డాక్టర్లు అయ్యి కడుపులో కత్తెర్లు పెట్టి కుట్లు వేస్తున్నారనీ గీతా కృష్ణ అంటూ మా మనోభావాలను కించపరిచి, మా హక్కులకు భంగం కలిగే విధంగా మాట్లాడడం వలన వెంటనే దర్శకుడు గీతాకృష్ణ పై ఎస్సీ, ఎస్టీ కేసును నమోదు చేయాలని కోరారు.

## ముసునూరు మండలంలో దొంగల హల్చల్

ఏలూరు జిల్లా ప్రతినిధి - ప్రసాద్ (శుభోదయం న్యూస్):



ఏలూరు జిల్లా ముసునూరు మండలంలో దొంగల హల్చల్ రెండుచోట్ల చోరీ చేసిన వైనం గత రాత్రి మండలంలోని వలసపల్లి గ్రామంలో ఒక వ్యక్తి ఇల్లు అద్దెకు తీసుకొని ఇంటి యజమాని బండారుపల్లి జయలక్ష్మి కి తీర్థంలో మత్తుమందు కలిపి ఇచ్చి రెండు పేటల ఎనిమిది కాసుల బంగారు గొలుసు అపహరించి పరారయ్యాడు.అక్కిరెడ్డిగూడెం గ్రామంలో పాస్టర్ సుందర్ సింగ్ ఇంట్లో అందరూ గత రాత్రి చర్చికి వెళ్లిన సమయంలో 15 కాసుల బంగారం 60,000 నగదు చోరీ చేసి పరారైన వైనం.సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు రెండు నేరాలు ఒక వ్యక్తి చేశాడా లేక వేరు వేరు వ్యక్తులు చేశారా అన్నదానిపై దర్యాప్తు చేస్తూ సమీపంలోని సిసి ఫుటేజ్లు పరిశీలిస్తూ,ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు డాగ్స్క్వాడ్ తో కూడా విచారణ చేపట్టారు.

## రామిరెడ్డి త్వరగా కోలుకోవాలని విఘ్నేశ్వరునికి పూజలు

బిట్రగుంట(శుభోదయం న్యూస్):





కావలి నియోజకవర్గం మాజీ శాసనసభ్యుడు రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి గుండె సంబంధిత శాస్త్ర చికిత్స చేయించుకున్నందున ఆయన త్వరగా కోలుకొని ప్రజా సేవలో మమేకం కావాలని బోగోలు మండల వైకాపా కన్వీనర్ మద్ది బోయిన వీర రఘు ఆధ్వర్యంలో ఆ పార్టీ శ్రేణులు బోగోలు లోని విగ్నేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పై కార్యక్రమంలో జడ్పిటిసి మద్ది బోయిన కీర్తన, మండలఉపాధ్యక్షురాలు మద్ది బోయినపద్మ, మాజీమండల పరిషత్ అధ్యక్షురాలు పఠ్రి సులోచనమ్మ, ఎంపీటీసీ సభ్యులు ఏకే సుందరరాజు మల్లిమోహన్ రావు, ఎస్ జి వి కండ్రిక సర్పంచ్ ఉప్పాల మాచర్ల, జక్కపల్లి గూడూరు సర్పంచ్ బండ్ల సురేష్ సీనియర్ నాయకులు తుమ్మల రమణయ్య, పఠ్రి అంకులయ్య,మేకలసాల్మన్ రాజు, తదితరులు పాల్గొన్నారు.

## త్రాగునీరు సక్రమంగా చేరకపోవడంతో తీవ్ర అవస్థలు పట్టించుకోని అధికారులు

బద్వేల్ నియోజకవర్గం, రిపోర్టర్ శివారెడ్డి(శుభోదయం న్యూస్):



మండల కేంద్రంలోని పాతూరు గ్రామంలో గత కొద్ది నెలలుగా ఇటుకల ఓబులేసు ఇంటి సమీపము నుంచి క్రింది వైపు ఉన్న గ్రామస్తులకు కుళాయిల నుంచి త్రాగునీరు సక్రమంగా చేరకపోవడంతో తీవ్ర అవస్థలకు గురయ్యేవారు. సమస్యను చాలాసార్లు అధికారులకు,స్థానిక నాయకుల దృష్టికి కూడా గ్రామస్తులు తీసుకు వెళ్లడం జరిగింది. దీంతో స్పందించిన నాయకులు, ఆర్డబ్ల్యూఎస్ అధికారులు పరిశీలించడం జరిగింది.ఈ వీధి నందు గత కొన్ని నెలల క్రితం సిమెంటు రోడ్డు వేయడంతో భూమిలో ఉన్న ప్లాస్టిక్ పైపు అణిగిపోయి అవతలి వైపుకు నీరు పోకుండా ఆటంకం కలిగింది.ఇది గమనించిన స్థానిక పంచాయతీ సెక్రెటరీ వెంకటసుబ్బయ్య స్వయంగా దగ్గర ఉండి ఎక్కడైతే పైపు డ్యామేజ్ అయిందో ఆ పైపును తొలగించే ప్రయత్నం ముమ్మరంగా పనులు చేయడం జరుగుతుంది.డ్యామేజ్ అయిన పైపును తీసేసి క్రొత్త పైపు వేసినట్లయితే,అవతల వైపుకు నీరు ఫ్రీగా వెళ్లేందుకు ఆస్కారం ఉంటుంది.దీంతో పాతూరు గ్రామస్తులకు నీటి సమస్య తీరినట్లు అవుతుంది.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేసిన ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ రావు


త్రిపురాంతకం మండల, రిపోర్టర్ గుత్తా మూర్తయ్య (శుభోదయం న్యూస్):



తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరు కాబడిన ఆర్థిక సహాయ చెక్కును గుత్తా భాగ్యం కు అందచేసిన దామచర్ల జనార్ధన్ రావు ఈ సందర్భముగా ఒంగోలు శాసన సభ్యులు మాట్లాడుతూ వివిధ ఆరోగ్య కారణాల రీత్యా ఆసుపత్రిల లో వైద్య సహాయం పొంది వైద్య ఖర్చులు భారమై ఆర్థిక సమస్యలతో సతమతమవుతున్న వారికి కొంత ఊరటగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు లబ్ధిదారులకు కొంత మేర ఆర్థిక సహాయం మంజూరు చేయడం జరుగుతోందని, అందులో భాగముగా గుత్తా భాగ్యం కు 30 వేల రూపాయల ఆర్థిక సహాయం చెక్కు రూపంలో లబ్ధిదారుడికి పంపిణీ చేయడం జరిగినది తెలిపారు.

## చాట్రాయి మండలంలో బిజేపి విస్తృత సర్వే

చాట్రాయి మండల, రిపోర్టర్ చంద్రశేఖర్(శుభోదయం న్యూస్):



ఏలూరు జిల్లా చాట్రా యి మండలంలో కిసాన్ సన్మాన యోజన పథకం అర్హులైన రైతులకు లబ్ధి చేకూరిందా?, లేదా? అని చాట్రాయి మండలం చనుబండ కురుమ (బిసి) కాలనీలో ఇంటింటి సర్వే కార్యక్రమంలో బిజెపి సీనియర్ మరి యు ఏలూరు జిల్లాఎస్సీ మోర్చా నాయకులు శ్రీకర్ బుర్రి మాట్లాడుతూ దేశానికి వెన్నెముక రైతే నని ,రైతే రాజు అనే పేరుని నిజం చేసే క్రమంలో మన ప్రియతమ ప్రధాని నరేంద్ర మోడీ రైతులకు అండగా, కాలానికి అనుగుణంగా వేసే పంట లకు పెట్టుబడి టైంలో రైతన్నకు ఆస రాగా, అండగా ఏడాదికి 6000రూపాయలు విడతల వారీగా అంది స్తుందని ఈ ఏడాది 20, 21 విడుదలకు గాను 4వేల రూపాయలు అందించడం జరిగిందని తెలిపారు.ప్రతి ఒక్క రైతు ఈ అవకాశాన్ని వినియోగించుకుని, రానివారు సరైన పత్రా లుఇచ్చి నమోదుచేయించు కోవాలని, ప్రతి ఒక్క రైతు కూడా ఆర్గా నిక్ వ్యవసాయాన్ని ప్రోత్సహించి మెరుగుపరిచి, రసాయన ఎరువు లు వాడకాన్ని తగ్గించి ఆరోగ్య పై కూడా జాగ్రత్త లు తీసుకోవాలని, మోడీ ప్రభుత్వం ఇచ్చే టు వంటి గోశాలలు, ఆర్టికల్చర్ పామాయిల్ లాంటి పంటలకు 90 శాతం సబ్సిడీ ఇచ్చి ప్రోత్సహిస్తుందని , డైరీ ఫార్మ్ , మేకలు ,గొర్రెలు, అలాగే చిన్న పరిశ్రమ లకు పీఎం ఈ జి పి పథకం కింద 35 నుంచి 40 శాతం వరకు సబ్సి డీ ఇస్తుందని, రైతులకు తెలియజేసారు.టిడిపి మాజీ ఎంపీపీ కందుల కృష్ణ, మాట్లాడుతూ అన్నదాత సుఖీభవ ద్వారా ముఖ్యమంత్రి చంద్రబాబు అందించే విడతకు ఐదువేల రూ పాయలుఏడాదికి14 వేలు రైతుల జీవితా లలో సంతోషాన్ని నింపిందని రైతులు ప్రధాని మోదీని మరియు ముఖ్యమంత్రి చంద్రబాబు సేవలను కొని యాడుతూ ప్రజలు ఎన్డీఏ కోటమీ ప్రభుత్వానికి నీరాజనాలు పడుతున్నారు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో వి ఏ ఏ నాగమణి, జడ్ బి మాధవి, బన్నీ అప్పా రావు కుటుంబం మరి యురైతులుపాల్గొన్నారు.

## వెలుగు ఏపిఎంకు మాతృవియోగం

బిట్రగుంట(శుభోదయం న్యూస్):



బోగోలు మండలం వెలుగు ప్రాజెక్ట్ ఏపిఎం బచ్చు నవీన్ తల్లి అంజని అనారోగ్య కారణాలతో నెల్లూరులో వైద్య చికిత్స పొందుతూ మంగళవారం సాయంత్రం మృతి చెందింది దాంతో మండలంలోని పలువురు ప్రజా ప్రతినిధులు ప్రభుత్వ అధికారులు ఆమె మరణం పట్ల సంతాపం తెలియజేశారు కావలి లోని ఆయన స్వగృహంలో అంత్యక్రియలు నిర్వహించనున్నారు.

## నాటు సారా పై దాడులు 50 లీటర్ల బెల్లపు ఊటను ధ్వంసం చేసిన ఎక్సైజ్ అధికారులు

ఏలూరు జిల్లా ప్రతినిధి - ప్రసాద్ (శుభోదయం న్యూస్):



డిప్యూటీ కమిషనర్ ఆఫ్ ప్రోహిబిషన్ ఎక్సైజ్ ఏలూరు శ్రీమతి .శ్రీలత మేడం, అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ ప్రోహిబిషన్ ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ ఏలూరు శ్రీ. కె.వి.యన్.ప్రభు కుమార్, డీపీ ఈవో ఏలూరు జిల్లా శ్రీ.ఆవులయ్య ఆదేశాలు ప్రకారము , చింతలపూడి స్టేషన్ అధికారులు మరియు సిబ్బంది సంయుక్తంగా కలిసి ఎక్సైజ్ నేరములు కొరకు చింతలపూడి మండలం, పంతంగలగూడెం గ్రామములో ఎక్సైజ్ నేరములు కొరకు దాడులు చేయగా ధారావతు పవన్ మరియు దేశావతు లక్ష్మీ కు సంబంధించిన (50) లీటర్ల పులిసిన బెల్లపు ఊట ను ధ్వంసం చేసి వారిరువూరి పై పరారీ కేసు నమోదు చేయడమైనది! అలాగే ఈ రోజు సమాచార హక్కు చట్టం-2005 పై చింతలపూడి బస్ స్టేషన్ నందు అవగాహన సదస్సు కల్పించడమైనది! ఈ దాడులలో స్థానిక చింతలపూడి ఎక్సైజ్ స్టేషన్ ఎస్. ఐ. లు అబ్దుల్ ఖలీల్, జె.జగ్గారావు మరియు సిబ్బంది పాల్గొన్నారని చింతలపూడి ఎక్సైజ్ సి. ఐ పి.అశోక్ తెలిపినారు!

## శ్రీవల్లి దేవసేన సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఉత్సవాలు


ఏలూరు జిల్లా ప్రతినిధి- ప్రసాద్ (శుభోదయం న్యూస్ ):



ఏలూరు జిల్లా కొయ్యలగూడెం మండలం బయ్యన్నగూడెం గ్రామంలో దశాబ్దాల కాలం నుండి వేంచేసి ఉన్న శ్రీ వల్లి దేవసేన సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఉత్సవాలు ఈనెల 26వ తేదీ నుండి ఘనంగా నిర్వహించబడతాయని బయ్యనగూడెం గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ కోరుకొండ లలిత తెలిపారు. షష్టి ఉత్సవాలు ప్రారంభం అయితే గ్రామంలో ప్రతి కుటుంబంలో పెద్ద పండుగ వాతావరణం నెలకొంటుందని అన్నారు. బయ్యనగూడెంలో స్వయంభు వెలసిన సుబ్రహ్మణ్యేశ్వర స్వామిని దర్శించుకుంటే అంత శుభాలే జరుగుతాయని ఆమె తెలిపారు. గ్రామానికి చెందిన ఆడపడుచులు షష్టి ఉత్సవాలు ప్రారంభమైతే వారి యొక్క కుటుంబం సమేతంగా స్వామివారిని దర్శించుకోవడానికి ప్రతి ఏటా వస్తు ఉంటారని అన్నారు. ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలోనే ప్రసిద్ధిగాంచిన పలు క్షేత్రాలలో బయ్యనగూడెం గ్రామంలో దశాబ్దాల కాలం నాడు వెలసిన స్వయంభు వల్లి దేవసేన సుబ్రహ్మణ్యస్వామి ఒకరు అని , పోలవరం నియోజకవర్గం లో రాజకీయ నాయకులు వారి యొక్క గెలుపు కోసం రాజకీయ ప్రస్తానాన్ని ఇక్కడ నుండే ప్రారంభిస్తారని, సంతానం లేని వారు కూడా స్వామివారిని దర్శించుకుంటే సంతానం కలుగుతుందని, ఉత్సవాలు ప్రారంభం నుంచి చివరి రోజు వరకు ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, గ్రామస్తులు అంగరంగ వైభవంగా నిర్వహిస్తారని ఆమె పేర్కొన్నారు.

## మాదాల వారి వివాహ వేడుకల్లో పాల్గొన్న ప్రకాశం జిల్లా ఎంపీటీసీల సంఘం అధ్యక్షులు ఆకుపాటి

పామూరు మండల రిపోర్టర్ బండి రమేష్ (శుభోదయం న్యూస్):



పామూరు మండలం దూబగుంట్ల గ్రామం నందు మాదాల మహీంద్ర యాదవ్ వివాహ వేడుకలో పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించిన ప్రకాశం జిల్లా ఎంపీటీసీల సంఘం అధ్యక్షుడు ఆకుపాటి వెంకటేష్ ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్లు గుత్తి మహేష్,ఆవుల నారాయణ,తాటిపాత్రి మల్యాద్రి రెడ్డి, ఇండ్ల నరసింహ రావు, గోసుల సురేంద్ర, తాళ్లపల్లి వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి ఫుట్ బాల్ ఛాంపియన్షిప్ లో గేలిసిన తాడువాయి విద్యార్థులు

ఏలూరు జిల్లా, జంగారెడ్డిగూడెం మండలం, నూజివీడు కిషోర్ బాబు (శుభోదయం న్యూస్):



జంగారెడ్డిగూడెం మండలం తాడువాయి గ్రామ విద్యార్థులు. ది 19 11 2025 నుండి 21 11 2025 వరకు చిత్తూరు అన్నమయ్య జిల్లా మదనపల్లిలో జరిగిన స్టేట్ లెవెల్ ఫుట్బాల్ ఛాంపియన్షిప్ లో పశ్చిమగోదావరి జిల్లా బాయ్స్ గర్ల్స్ తృతీయ స్థానం సాధించారు దీనిలో ప్రముఖ భూమిక పోషించిన తాడువాయి విద్యార్థులు జే కీర్తన కే కార్తీక్ లను మరియు శిక్షణ ఇచ్చినటువంటి పీడీ న్ నాగేంద్రబాబు ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి స.యల్.వి.నరసమాంబ,పాఠశాల కమిటీ చైర్మన్ జే.వీర్రాజు, మరియు గ్రామ పెద్దలు ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు అభినందించారు.

## ఈనెల 30న చీరాలలో చేనేత సదస్సు పాంప్లెట్ ఆవిష్కరించిన బీసీ నాయకులు

బాపట్ల జిల్లా, (శుభోదయం న్యూస్) :



ఈనల 30న పేరాలలోని గోలి సదాశివరావు కళ్యాణ మండపంలో చేనేత సమస్యలపై రాష్ట్ర చేనేత సదస్సు నిర్వహిస్తున్నట్లుబీసీ బడుగు బలహీన వర్గాల సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఉప్పాల మురళి విలేఖరుల సమావేశంలో తెలిపారు. ఈ సందర్భంగా పలువురు నేతలు మాట్లాడుతూ చేనేతలకు గత ప్రభుత్వాలు కానీ, ప్రస్తుత కూటమి ప్రభుత్వం కానీ ఏ విధమైన పథకాలు జారీ చేయడంలేదని, కంటి తుడుపు చర్యగా పది, ఇరవై వేల రూపాయలు వేసి చేతులు దులుపుకుంటున్నాయన్నారు. ఆ విధంగా కాకుండా శాశ్వత పరిష్కారం కనుగొనాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేస్తున్నామని, రాజకీయ పార్టీలకు అతీతంగా ఈ సదస్సును ఏర్పాటు చేస్తున్నామని, ఈ నెల ముప్పైయ్యవ తేదీన నిర్వహించే జాతీయ చేనేత దినోత్సవంను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం చేనేత సదస్సు కరపత్రాన్ని విడుదల చేశారు. కార్యక్రమంలో ఆల్ ఇండియా బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కాగిత కోటేశ్వరరావు, జిల్లా అధ్యక్షులు భగత్ సింగ్, బిసి నాయకులు దేవరపల్లి చెంచు బాబు, బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ నాయకులు,వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన చేనేత నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలు కోసమే జనవాణి కార్యక్రమం

- ఎమ్మెల్యే చిర్రి

పోలవరం ప్రతినిధి, (శుభోదయం న్యూస్):



పోలవరం నియోజకవర్గం ప్రజా సమస్యల పరిష్కార వేదిక జనవాణి కార్యక్రమంలో వినతుల స్వీకరించిన పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు. నియోజకవర్గంలో ప్రజా సమస్యల పరిష్కారానికై డిప్యూటీ సీఎం, జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ సూచనల మేరకు ప్రతి మండలంలో నిర్వహించనున్న జనవాణి కార్యక్రమాన్ని మంగళవారం పోలవరం సచివాలయం-1 ప్రాంగణంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు ప్రజల నుండి స్వయంగా వినతులను స్వీకరించారు. ప్రజలు అందించిన సమస్యలపై వెంటనే స్పందించిన ఎమ్మెల్యే ఈ కార్యక్రమంలో హాజరైన సంబంధిత అధికారులకు తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించగా, అధికారులు సమస్యలకు తగిన పరిష్కారాలను సూచించారు. అనంతరం జనవాణి కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మాట్లాడుతూ ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకొని వేగవంతంగా పరిష్కరించడమే జనవాణి లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ట్రైకర్ చైర్మన్ బొరగం శ్రీనివాస్, జనసేన జిల్లా కార్యదర్శి గడ్డమణుగు రవికుమార్, జనసేన ప్రధాన కార్యదర్శి కరాటం సాయి, బీజెపి నాయకురాలు బొరగం వెంకటలక్ష్మి, మండల అధ్యక్షులు గుణపర్తి సత్యనారాయణ (చిన్ని), ఐటీడీపీ కోఆర్డినేటర్ ఏవి, మొగళ్ళ హరిబాబు, వైస్ ప్రెసిడెంట్ తెలగం శెట్టి రాము, కురసం రమేష్, ప్రధాన కార్యదర్శి చీకట్ల సాయి, కాకి అయ్యప్ప, శీలం వంశీ, కార్యదర్శి మామిడిపల్లి స్వాతి, వరప్రసాద్, సొసైటీ అధ్యక్షులు కొనతల ప్రసాద్, టిడిపి మండల అధ్యక్షులు మంగినకొండ, కొల్లూరి శ్రీనివాస్, కూటమి నాయకులు వివిధ శాఖల అధికారులు తదితరులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.


## ధాన్యం కొనుగోలులో గోనె సంచులు, రవాణా వంటి సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోండి

ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం విజ్ఞప్తి..

ఏలూరు జిల్లా ప్రతినిధి - ప్రసాద్ (శుభోదయం న్యూస్):




ఖరీఫ్ ధాన్యం కొనుగోలులో గోనె సంచులు, రవాణా వంటి సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని, రైతులను ఇబ్బందులకు గురి చేయవద్దని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్ కోరారు. ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. చింతలపూడి ధాన్యం కొనుగోలు కేంద్రాల పరిధిలో గోనె సంచులు, రవాణా వంటి సమస్యలతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని వస్తున్న వార్తల పట్ల ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఒకవైపు జిల్లాలో పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ క్షేత్రస్థాయిలో పర్యటన చేస్తున్న, ఎప్పటికప్పుడు జిల్లా ఉన్నతాధికారులు పర్యవేక్షణ చేస్తున్న గోనె సంచులు అందుబాటులో లేకపోవడం ఏమిటని ప్రశ్నించారు. ధాన్యం కొనుగోలు సమస్యలు తలెత్తకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలని లేనిపక్షంలో రైతులను సమీకరించి ఆందోళనలు చేపడుతామని హెచ్చరించారు.



## సింగర్‌గా మారేందుకు నవీన్ పొలిశెట్టి ఇబ్బందులు..

## అనగనగా ఒక రాజు ఫస్ట్ సింగిల్ ఆన్ ది వే

జాతి రత్నాలు ఫేం నవీన్ పొలిశెట్టి హీరోగా నటిస్తోన్న చిత్రం అనగనగా ఒక రాజు మారి డైరెక్ట్ చేస్తున్న ఈ మూవీ 2026 జనవరి 14న ఈ మూవీ గ్రాండ్‌గా విడుదల కానుంది. కామెడీ ఎంటర్‌టైనర్‌గా రాబోతున్న ఈ చిత్రంతో నవీన్ పొలిశెట్టి సింగర్‌గా మారబోతున్నాడని తెలిసిందే. దీనికి సంబంధించి అధికారిక అప్‌డేట్ వచ్చేసింది. నవీన్ పొలిశెట్టి పాడిన భీమవరం బల్మా పాటను నవంబర్ 27న లాంచ్ చేయనున్నట్టు షేర్ చేశారు మేకర్స్. పండగకు స్టెప్పులు వేయడానికి రెడీగా ఉండండి.. అంటూ ప్లేబ్యాక్ సింగర్ కావడానికి నవీన్ పొలిశెట్టి పడుతున్న కష్టాలను చూపిస్తూ ఫన్నీగా కట్ చేసిన వీడియోను మేకర్స్ విడుదల చేశారు. ఈ వీడియో నెట్టింట వైరల్ అవుతోంది. సితార ఎంటర్‌టైన్ మెంట్స్ నిర్మిస్తున్న ఈ మూవీలో మీనాక్షి చౌదరి ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో వస్తోన్న ఈ చిత్రాన్ని ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ కో ప్రొడ్యూస్ చేస్తుంది. ఈ చిత్రానికి మిక్కీ జే మేయర్ మ్యూజిక్ డైరెక్టర్. రాజుగారి పెళ్లి విందులో చమ్మక్ చంద్ర అరేయ్ ఇది రాజుగారి పెళ్లి.. గెస్టులందరికీ గోల్డ్ ప్లేట్స్ మాత్రమే పెట్టండి.. అంటూ చెప్పే డైలాగ్స్‌తో మొదలైంది ప్రీ వెడ్డింగ్ వీడియో. అతిథుల్లో ఓ వ్యక్తి ఏంటండి వీళ్లు ప్లేటు గోల్డ్.. స్వీటు గోల్డ్ అంటున్నారు.. ఇదేమైనా మలబార్ గోల్డ్ వాళ్ల పెళ్లా అని అడుగుతుంటే.. మరో వ్యక్తి ఏవండి ఇది మా రాజుగారి పెళ్లండి అని అంటున్నాడు. నవీన్ పొలిశెట్టి ముఖేశ్ అంబానీ కుమారుడు అనంత్ అంబానీ వెడ్డింగ్ క్యాసెట్ చూస్తూ.. ముఖేశ్ అంబానీకి ఫోన్ చేసి.. ముఖేశ్ మామయ్యా ఈవెంట్‌కు వచ్చిన సెలబ్రిటీల ఫోన్ నంబర్లు పెట్టు చెబుతా.. ఈ ఇయర్ అంతా అంబానీ పెళ్లి.. వచ్చే ఏడాదంతా రాజుగారి పెళ్లి అంటున్నాడు. జాతి రత్నాలు హీరో స్టైల్ ఆఫ్ హ్యూమర్ టచ్‌తో సాగుతున్న వీడియో సినిమాపై అంచనాలు అమాంతం చేస్తోంది.



# ఆంధ్ర కింగ్ తాలూకా.. వామ్మో రన్ టైమ్ చాలా ఎక్కువే..!

ఎనర్జిటిక్ స్టార్ రామ్ పోతినేని, భాగ్యశ్రీ హీరో, హీరోయిన్లుగా నటిస్తోన్న లేటేస్ట్ మూవీ 'ఆంధ్రా కింగ్ తాలూకా' ఈ సినిమాకు మహేశ్ బాబు.పి దర్శకత్వం వహించారు. ఓ సినిమా హీరో అభిమాని జీవితం ఆధారంగా చిత్రాన్ని తెరకెక్కించారు. ఇప్పటికే రిలీజైన టీజర్, సాంగ్స్, ట్రైలర్‌కు ఆడియన్స్ నుంచి క్రేజీ రెస్పాన్స్ వచ్చింది. తాజాగా ఈ మూవీ సెన్సార్ పూర్తి చేసుకుంది. ఈ సినిమాకు యూ/ఏ సర్టిఫికేట్ జారీ చేసింది సెన్సార్ బోర్డ్. ఈ మూవీ రన్ టైమ్ రెండు గంటల 40 నిమిషాలుగా(యాడ్స్, టైటిల్స్‌తో సహా) ఉండనుంది. కాగా.. ఈ చిత్రంలో ఉపేంద్ర కీలక పాత్రలో కనిపించనున్నారు. ఈ మూవీని మైత్రి మూవీ మేకర్స్ బ్యానర్‌లో నవీన్ యెర్నేని, వై రవిశంకర్ నిర్మించారు. ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ సినిమా నవంబర్ 27న థియేటర్లలో సందడి చేయనుంది. ఈ చిత్రంలో హీరో అభిమాని పాత్రలో రామ్ కనిపించనున్నారు.

## ప్రేక్షకులకు మనసైతే కనక వర్షమే



రాజు వెడ్స్ రాంబాయిలో ఒక పాటుంది. నీ మీద నాకు మనసాయెనే అంటూ హీరోయిన్ ని ఉద్దేశించి హీరో పాడతాడు. ఇది ఇప్పుడీ సినిమా ఫలితానికి కూడా సరిగ్గా అన్వయించుకోవచ్చు. పెద్దగా అంచనాలు లేకుండా తక్కువ హైప్ తో రిలీజైన ఈ మూవీ కేవలం మూడు రోజులకే ఏడు కోట్ల గ్రాస్ దాటేయడం ట్రేడ్ వర్గాలను ఆశ్చర్యపరుస్తోంది. మొదటిరోజు కన్నా శని ఆదివారాల కలెక్షన్లు ఎక్కువగా ఉండటం ఊహించని పరిణామం. తొమ్మిదికి పైగా సినిమాలతో పోటీ ఉన్నప్పటికీ రాంబాయి రాజుల ప్రేమకథ ఇంతగా ఆడియన్స్ కి కనెక్ట్ కావడం చూస్తే ప్రేక్షకులకు మనసైతే కనకవర్షం ఖాయమే అని అర్థం చేసుకోవచ్చు.



# ఆస్కార్ బరిలో మన సినిమా.. ఇదీ రికార్డే

ఆస్కార్ అవార్డ్ అనేది ప్రతి ఇండస్ట్రీ కల. భారతీయ సినిమాలకు, మరీ ముఖ్యంగా దక్షిణాది చిత్రాలకు చాన్నాళ్ల పాటు ఇది అందని ద్రాక్షలానే మిగిలింది. కానీ 'ఆర్ఆర్ఆర్'లోని నాటు నాటు పాటకు పురస్కారం దక్కడంతో యావత్ భారతదేశం సంతోషంతో ఉప్పొంగింది. ఇప్పుడు మరో హిట్ మూవీ.. ఆస్కార్ బరిలో నిలిచింది. అదే ఈ ఏడాది వందల కోట్లు సాధించి ప్రేక్షకుల్ని ఆకట్టుకున్న 'మహావతార్ నరసింహ'. సలార్, కేజీఎఫ్ తదితర మూవీస్ తీసిన హొంబలే ఫిల్మ్స్ నుంచి ఈ ఏడాది వచ్చిందీ యానిమేషన్ సినిమా. జూలై 25న ఏ మాత్రం అంచనాల్లేకుండా థియేటర్ల రిలీజ్ చేశారు. తొలివారం పాజిటివ్, మౌత్ టాక్ రావడంతో ఓ మాదిరి కలెక్షన్ వచ్చాయి. రెండో వారం నుంచి ఇక తగ్గేదే లే అనేలా దూసుకుపోయింది. రూ.30-40 కోట్ల బడ్జెట్‌తో తీస్తే ఓవరాల్‌గా రూ.300 కోట్లకు పైగా వసూళ్లు సాధించింది. పాన్ ఇండియా లెవల్లో సరికొత్త రికార్డులు సృష్టించింది.

ఇకపోతే ఇప్పుడీ సినిమా ఆస్కార్ బరిలోనూ నిలిచింది. 2026 ఆస్కార్ పోటీలో ఉత్తమ యానిమేటెడ్ ఫీచర్ ఫిల్మ్ కేటగిరీలో పలు దేశాల నుంచి వచ్చిన 35 సినిమాల్లో 'మహావతార్ నరసింహ' కూడా ఒకటిగా నిలిచింది. మన దేశం నుంచి ఆస్కార్ బరిలో నిలిచిన తొలి యానిమేటెడ్ చిత్రం ఇదే కావడం విశేషం. ఒకవేళ ఆస్కార్? గెలుచుకుంటే మాత్రం అది మరొక అద్భుతం అవుతుందడంలో ఎలాంటి సందేహం లేదు. మహావతార్ నరసింహ సినిమా విషయానికొస్తే.. శ్రీ మహావిష్ణువు, నరసింహావతారం ఆధారంగా రూపొందిన చిత్రమిది. మీరు సృష్టించిన ఏ జీవి వల్ల, ఎలాంటి కాలంలోనూ ఏ అస్త్ర శస్త్రాల నుంచి తన ప్రాణాలకి ముప్పు కలగకూడదని బ్రహ్మ దేవుడి నుంచి రాక్షసరాజు హిరణ్యకశిపుడు వరం పొందుతాడు. ఆ తర్వాత ముల్లోకాలకు తానే అధిపతినని, తానే భగవంతుడినని ప్రకటించుకుంటాడు. భూలోకంలో ధర్మాన్ని కాలరాస్తాడు. తన సోదరుడి మరణానికి కారణమైన మహావిష్ణువుపై మరింత కోపంతో రగిలిపోతుంటాడు. కానీ తన కుమారుడు ప్రహ్లాదుడు... శ్రీవిష్ణువుకి మహా భక్తుడిగా మారతాడు. ఇది సహించలేని హిరణ్యకశిపుడు.. ప్రహ్లాదుడిని చంపేందుకు ఎలాంటి ప్రయత్నాలు చేశాడు? తనకెంతో ప్రీతిపాత్రమైన భక్తుడు ప్రహ్లాదుడిని మహావిష్ణువు ఎలా కాపాడుకున్నాడు? ఎలాంటి పరిస్థితుల్లో నరసింహావతారం ఎత్తాల్సి వచ్చింది? హిరణ్యకశిపుడి సంహారం ఎలా జరిగింది? అనేదే సినిమా స్టోరీ.



# భాగ్యశ్రీతో డేటింగ్ రూమర్స్.. స్పందించిన రామ్ పోతినేని!

హీరో రామ్ పోతినేని నటి భాగ్యశ్రీ బోర్సే ప్రేమలో ఉన్నారనే వార్త గత కొన్నాళ్లుగా సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది. 'ఆంధ్రకింగ్ తాలూకా' మూవీ షూటింగ్ సమయంలో వీరిద్దరి మధ్య సాన్నిహిత్యం పెరిగిందని..అది కాస్త స్నేహబంధం దాటి ప్రేమగా మారిందనే ప్రచారం జోరుగా సాగింది. తాజాగా ఈ పుకార్లపై హీరో రామ్ పోతినేని స్పందించారు. ఆంధ్రాకింగ్ తాలుకా మూవీ ప్రమోషన్స్‌లో భాగంగా ఓ ఇంటర్వ్యూలో రామ్ మాట్లాడుతూ.. భాగ్యశ్రీతో డేటింగ్ అనేది కేవలం రూమర్ మాత్రమే అని స్పష్టం చేశారు. 'ఆంధ్రకింగ్ తాలుకా' సినిమా కోసం నేను ఒక ప్రేమ గీతం రాశాను. అప్పటి నుంచి ఈ రూమర్స్ మొదలయ్యాయి. భాగ్యశ్రీ పై మనసులో ప్రేమ లేనిదే ఇంత గొప్ప పాట ఎలా రాయగలడు? అని అంతా అనుకున్నారు. వాస్తవం ఏంటంటే.. ఈ సినిమాలో హీరోయిన్‌ని ఎంపిక చేయకముందే నేను ఆ పాట రాశాను. సినిమాలో హీరో, హీరోయిన్ల పాత్రలను ఊహించుకొని ఆ లిరిక్స్ రాస్తే..అంతా మరోలా అనుకున్నారు' అని రామ్ చెప్పుకొచ్చారు. ఇక ఇదే విషయంపై మరో ఇంటర్వ్యూలో భాగ్యశ్రీ కూడా స్పందించారు. రామ్ తనకు మంచి స్నేహితుడు మాత్రమే నని.. ఒక నటుడిగా ఆయన అంటే తనకు ఎంతో గౌరవం అని చెప్పింది. ఆయన డెడికేషన్ చూసి ఎంతో నేర్చుకున్నానని..అంతకు మించి తమ మధ్య ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేసింది. ఆంధ్రకింగ్ తాలుకా సినిమా విషయానికొస్తే..పి. మహేశ్‌బాబు దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో రామ్‌కి జోడీగా భాగ్యశ్రీ నటించింది. ఇందులో రామ్ ఒక స్టార్ హీరోకి అభిమానిగా నటించబోతున్నారు. కన్నడ నటుడు ఉపేంద్ర కీలక పాత్ర పోషించిన ఈ మూవీ నవంబర్ 27న ప్రేక్షకుల ముందుకు రానుంది.